RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 204 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 4-11-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00


## నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

ఆప్తి కొరకు జేయు నదియె వ్యాపారమ్ము
పుణ్యముకొరకైన దానమండ్రు
స్వార్థచింత లేక సాయమందురు గదా
విజయలక్ష్మి వాక్కు వినుర నరుడ

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి


## విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.







# దూసుకొచ్చిన మృత్యువు

## చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన కంకర టిప్పర్
- రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మిర్జాగూడ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం
- ప్రమాదంలో 24 మంది ప్రయాణికుల మృతి
- మృతుల్లో ఎక్కువ మంది మహిళలు, ఉద్యోగులు, విద్యార్థులు
- ఆర్టీసీ బస్సు డ్రైవర్, టిప్పర్ ఇరువురు మృతి
- 15 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు
- టిప్పర్ ఓవర్ లోడ్ మితిమీరిన వేగమే దాని కారణం
- నుజ్జు నుజ్జు అయిన బస్సు, టిప్పర్
- గ్రీన్ ట్రైబ్యునల్ కేసు వల్లే పనులు ఆలస్యం
- రహదారి విస్తరణ పనులు వేగవంతం చేస్తాం:పొన్నం, శ్రీధర్ బాబు
- బాధితకుటుంబాలను పరామర్శించిన మంత్రి పొన్నం, దామోదరం రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి
- బస్సు ప్రమాదం విచారణకు ఆదేశించిన ప్రభుత్వం
- మృతుల కుటుంబాలకు 7లక్షలు, గాయపడినవారికి 2లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

**చేవెళ్ల ప్రతినిధి, నవంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మితిమీరిన మితిమీరిన వేగం, ఓవర్ లోడు, రోడ్ల గుంతలు మయం, మలుపు రోడ్డు గుంతలమయం కారణంగా దూసుకు వచ్చి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీ కొట్టింది. ఈ ఘటనలో 24 మంది ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు మృత్యు ఒడిలోకి చేరారు. ఈ హృదయ విధానకరమైన సంఘటన జిల్లా చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంద్రారెడ్డి నగర్ మీర్జాగూడ సమీపంలో జరిగింది. ఈఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపింది. ఈఘటనకు సంబంధించిన సంబంధించిన పూర్తి వివరాలు స్థానికులు పోలీసులు బాధితుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి.తాండూర్ డిపోకు చెందిన హెచ్ 0003బస్సు సర్వీస్ నెంబర్ గల టిఎస్ 34 టిఏ 6354 నెంబర్ గల ఆర్టీసీ బస్సు తెల్లవారుజామున 4:40 నిమిషాలకు తాండూర్ నుంచి హైదరాబాద్ బయలుదేరింది. ఈ బస్సు చిట్టెంపల్లి, ఆలూరు గేటు దాటాక ఇంద్రారెడ్డి నగర్ నుంచి మీర్జాగూడ వెళ్తుండగా ఎదురుగా అతివేగంతో పఠాన్ చెరువు నుంచి వికారాబాద్ వైపు దూసుకు వచ్చిన టీజీ 06 టీ 3879 నెంబర్ గల కంకర లోడ్ టీప్పర్ ఆర్టీసీ బస్సును ఢీ కొట్టింది. దీంతో డ్రైవర్ క్యాబిన్ నుంచి వెనుక కూర్చున్న ప్రయాణికులపైన ఊపిరాడక 17 మంది అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనలో క్షతగాత్రులైన పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించగా చికిత్స పొందుతూ మరో

-మిగతా 2 లో







# కమీషన్లు రావనే ప్రాజెక్టుపై అశ్రద్ధ

## పదేళ్లలో పనులు చేయలేకపోయిన కేసీఆర్

- కమీషన్లు రావనే ప్రాజెక్టుపై అశ్రద్ధ
- రాజకీయ దురుద్దేశంతోనే ఎస్ఎల్‌బిసి పడావు
- ఇప్పుడేమో హరీష్ రావు అవాకులు చవాకులు
- ఎట్టి పరిస్థితుల్లోనూ టన్నెల్ పనులు పూర్తి చేస్తాం
- టన్నెల్ నిర్మాణపనులపై సీఎం రేవంత్ పరిశీలన

**నాగర్‌కర్నూల్, నవంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్ హయాంలో ఎస్-ఎల్‌బీసీ ప్రాజెక్టు ను పక్కకు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పులు చేసి.. అప్పులు చేసి దోపిడీ చేశారనే కారణంతోనే ప్రజలు బీఆర్ఎస్‌ని పక్కన బెట్టారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే తెలంగాణ



ప్రజలు బీఆర్ఎస్ నేతలని క్షమించరని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ని తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ విషయంలో తమ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు

-మిగతా 2 లో



# భారత ఆడబిడ్డలు గెలిచి చూపారు

- వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా
- బాహుబలి ప్రయోగంతో ఇస్రో ఘనత
- ఇరువురికి అభినందనలు తెలిపిన మోడీ

**న్యూఢిల్లీ,** ప్రైవేట్ రంగంలో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించేలా వాతావరణం కల్పించేందుకు రూ.లక్ష కోట్ల నిధిని ఉపయోగించనున్నట్లు ప్రధాని మోడీ తెలిపారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాంక్లేవ్ ని ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐసీసీ వన్డే వరల్డ్ కప్ సాధించిన భారత జట్టును, బాహుబలి రాకెట్‌ను విజయవంతంగా నింగిలోకి పంపిన భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రోను ఆయన అభినందించారు. ఆయన మాట్లాడుతూ కార్యక్రమం సైన్స్‌కు సంబంధించిందని.. కానీ తొలుత క్రికెట్‌లో భారత్ సాధించిన అద్భుతమైన విజయం గురించి మాట్లాడుతున్నానన్నారు. భారత మొత్తం తమ జట్టు సాధించిన విషయంతో సంతోషంగా ఉందని.. మహిళల జట్టు తొలి ప్రపంచకప్‌ని సాధించిందని.. ఇందుకు తాను మహిళా జట్టును హృదయపూర్వకంగా అభినందిస్తున్నాన్నారు. విజయాన్ని చూసి గర్విస్తున్నానని.. ఈ విజయం దేశంలోని కోట్లాది మంది యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఆ తర్వాత భారీ ఉపగ్రహాన్ని అత్యంత బరువైన ఉపగ్రహాన్ని ప్రయోగించినందుకు ఇస్రోను అభినందిం చారు. నిన్న భారత్ శాస్త్ర సాంకేతిక రంగంలో జెండా ఎగుర వేసిందని.. శాస్త్రవేత్తలు అత్యంత బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌ను విజయవంతంగా

-మిగతా 2 లో




# పేదలపై బుల్‌డోజర్లు అడ్డుకుందాం

- కారు, బుల్డోజర్‌కు మధ్యపోటీ
- జూబ్లీహిల్స్‌లో సునీతను గెలిపించాలి
- రేవంత్ హయాంలో అన్నీ లూటిఫికేషన్‌లే
- బోరబండ రోడ్‌షోలో కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, నవంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్):** పేదల ఇళ్లపైకి బుల్డోజర్లు రాకూడదంటే సునీతమ్మను గెలిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. కారు, బుల్డోజర్లు మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. బుల్డోజర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ బోరబండలో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. వినాయక నగర్, ఎస్పార్టీ నగర్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా హాజరయ్యారు. కిలోమీటర్‌ల మేర ఇసుకేస్తే రాలనంత మందితో నిండిపోయింద ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..

-మిగతా 2 లో



# పాకిస్థాన్ అణ్వాయుధాలను పరీక్షిస్తోంది

- 'రష్యా, చైనా, పాకిస్థాన్, ఉత్తర కొరియా వంటి దేశాలు అణు పరీక్షిస్తోంది
- కానీ వారు వాటిగురించి మాట్లాడటం లేదు
- మేము అలా కాదు. వారికి భిన్నంగా ఏదైనా బహిరంగంగానే చేస్తాం

**న్యూఢిల్లీ** అగ్రరాజ్యం అమెరికా దాదాపు మూడు దశాబ్దాల తర్వాత అణ్వాయుధ పరీక్షలను తిరిగి ప్రారంభిస్తున్నట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయాన్ని ట్రంప్ తాజాగా సమర్థించుకున్నారు. చైనా , పాకిస్థాన్ దేశాలు రహస్యంగా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. అయితే, వారు దాని గురించి మాట్లాడటం లేదని పేర్కొన్నారు. సీబీఎస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'రష్యా, చైనా, పాకిస్థాన్, ఉత్తర కొరియా వంటి దేశాలు అణు పరీక్షలను నిర్వహిస్తున్నాయి. కానీ వారు వాటిగురించి మాట్లాడటం లేదు. మేము అలా కాదు. వారికి భిన్నంగా ఏదైనా బహిరంగంగానే చేస్తాం' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. అణ్వాయుధాలకు ఉన్న విధ్వంసకర శక్తి కారణంగా ఆ పరీక్షలు చేయకూడదని గతంలో నిర్ణయించినట్లు ట్రంప్ ఇటీవలే తెలిపిన విషయం తెలిసిందే. అయితే, ప్రస్తుతం ఆ పరిస్థితులు మారిపోయాయని చెప్పారు. రష్యా,

-మిగతా 2 లో




# టిప్పర్ వేగమే కొంప ముంచింది

- ఆర్టీసీ బస్సు డ్రైవర్ తప్పిదం లేదు
- ప్రకటన విడుదల చేసిన తెలంగాణ ఆర్టీసి

**హైదరాబాద్, నవంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్):** చేవెళ్ల బస్సు ప్రమాదం ఘటనపై ఆర్టీసీ అధికారులు వివరణ ఇచ్చారు. బస్సు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆర్టీసీ ప్రకటన విడుదల చేసింది. టిప్పర్ అతివేగమే ప్రమాదానికి కారణమని దర్యాప్తులో తేలిందని చెప్పింది. రోడ్డు మలుపులో అతివేగం వల్ల టిప్పర్ డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడని, ప్రమాదానికి ఆర్టీసీ బస్సు గానీ, బస్ డ్రైవర్ కారణం కాదని స్పష్టం చేసింది. బస్ పూర్తి ఫిట్‌నెస్‌తోనే ఉందని.. డ్రైవర్ సర్వీసు రికార్డులోనూ గతంలో యాక్సిడెంట్లు లేనట్లు తేలిందని చెప్పింది. రోడ్డు మలుపు వద్ద అతి వేగంతో

-మిగతా 2 లో

# సైబర్ నేరాల పట్ల సుప్రీంకోర్టు ఆందోళన

- బాధితులు సుమారు 3000 కోట్లు కోల్పోవడం దారుణం
- డిజిటల్ అరెస్టు కేసుల్లో కఠిన శిక్షలు విధించాల్సిందే



**న్యూఢిల్లీ** డిజిటల్ అరెస్టు కేసుల్లో కఠిన శిక్షలు విధించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. చాలా విస్తృత స్థాయిలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అత్యున్నత న్యాయస్థానం షాక్ వ్యక్తం చేసింది. డిజిటల్ అరెస్టు కేసుల్లో బాధితులు సుమారు 3000 కోట్లు కోల్పోవడం పట్ల కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. సైబర్ నేరాలకు పాల్పడుతున్న మోసగాళ్లు తమకు తాము భద్రతా సిబ్బందిగా, కోర్టు అధికారులుగా, ప్రభుత్వాధికారులు పరిచయం చేసుకుని బెదిరింపులకు పాల్పడు తున్నారు. ఆడియో, వీడియో కాల్స్‌తో బాధితులను పీడిస్తున్నారు. బాధితులను కాల్స్‌తో బందీలుగా చేసి .. డబ్బులు చెల్లించేలా వత్తిడి తెస్తున్నారు.

-మిగతా 2 లో

# చేవెళ్ల ప్రమాదంలో ఇరుకు రోడ్డు కూడా ఓ కారణం



- అతివేగం కూడా ప్రమాదాలకు కారణం అవుతోంది
- స్పీడ్ కంట్రోల్ అమలుపై దృష్టి సారించాలి
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం

**హైదరాబాద్,** చేవెళ్ల వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో రెండు వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉన్నప్పటికీ.. ఇరుకు రోడ్డు, డివైడర్ లేకపోవడం ప్రమాదానికి ఒక కారణంగా తోస్తున్నదని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రమాద. తీవ్రత కూడా అధికంగా ఉందన్నారు. అలాగే వాహనాల స్పీడ్ లాక్ ఎంతవరకు అమలవుతుందో చూడాలని అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో బస్సు దుర్ఘటన నేపథ్యంలో తెలంగాణ రవాణా శాఖ

-మిగతా 2 లో

# భారత ఆడబిడ్డలు గెలిచి చూపారు

మొదటి తరువాయి

ప్రయోగించారన్నారు. ఈ మిషన్, ఇస్రోతో సంబంధం ఉ?న శాస్త్రవేత్తలందరినీ తాను అభినందిస్తున్నానన్నారు. రూ.లక్ష కోట్ల నిధి ప్రైవేట్‌రంగంలో పరిశోధనలను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ రోజు శాస్త్ర సాంకేతిక ప్రపంచంలో కూడా గొప్పరోజని.. 21వ శతాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణులు కలిసి కొత్తతరం శాస్త్ర సాంకేతిక రంగాలకు మార్గదర్శకత్వం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పరిశోధన అభివృద్ధి ఆవిష్కరణ పథకాన్ని ప్రారంభించామని.. దానికి రూ.లక్ష కోట్ల నిధిని కేటాయించామన్నారు. 'రూ.లక్ష కోట్లు మోదీ వద్దే ఉంటుందని మీరు అనుకోవచ్చు. అందుకే మీరు చప్పట్లు కొట్టడం లేదు. ఈ లక్ష కోట్లు మీ కోసం అంటూ శాస్త్రవేత్తలను ఉద్దేశించి అన్నారు. ఇది మీ సామర్థ్యాలను పెంపొందించడానికి. ఇది మీ కోసం కొత్త అవకాశాలను తెరవడానికి. ప్రైవేట్ రంగంలో కూడా పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించడమే మా ప్రయత్నం' అని పేర్కొన్నారు. భారతదేశం హై రిస్క్, అధిక ప్రభావ పరిశోధన ప్రాజెక్టులకు మద్దతు ఇస్తోందని ప్రధాని తెలిపారు. ఈ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులను సైన్స్ అండ్ టెక్నాలజీకి శక్తి కేంద్రంగా ఎదగడానికి ప్రోత్సహిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశంలో ఆధునిక ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి తమ ప్రభుత్వం గణనీయమైన సంస్కరణలను చేపట్టిందన్నారు. ఒక దశాబ్దంలో పరిశోధన వ్యయం రెట్టింపు అయ్యిందని.. మా ప్రభుత్వం ఆర్థిక నియంత్రణ, సముపార్జన విధానంలో గణనీయమైన సంస్కరణలు చేసిందని చెప్పారు.ఇది భారత్ ఆవిష్కరణ పట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

# సైబర్ నేరాల పట్ల సుప్రీంకోర్టు ఆందోళన

మొదటి తరువాయి

చీఫ్ జస్టిస్ సూర్య కాంత్, ఉజ్వల్ భుయాన్, జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం డిజిటల్ అరెస్టు కేసులపై విచారణ చేపట్టింది. ఈ విషయంలో కోర్టుకు సూచనలు చేసేందుకు అమికస్ క్యూరీని నియమించారు. కేంద్ర హోంశాఖ, సీబీఐ సమర్పించిన రెండు నివేదికలను కోర్టు పరిశీలించింది. డిజిటల్ అరెస్టుతో బాధితుల నుంచి సైబర్ నేరగాళ్లు సుమారు మూడు వేల కోట్లు వసూల్ చేయడం షాకింగ్‌గా ఉందని, బాధితుల్లో సీనియర్ సిటిజన్లు ఉన్నారని, ఒకవేళ ఇలాంటి కేసుల్లో కఠినమైన ఆదేశాలు ఇవ్వకుంటే, ఈ సమస్య మరింత జఠిలంగా తయారు అవుతుందని ధర్మాసనం పేర్కొన్నది. జుడిషియల్ ఆదేశాలతో భద్రతా ఏజెన్సీలను బలోపేతం చేయాలని, ఇలాంటి కేసులపై ఉక్కుపాదం మోపాలని కోర్టు పేర్కొన్నది. డిజిటల్ అరెస్టుల కేసులపై నవంబర్ 10వ తేదీ మళ్లీ విచారణ చేపట్టనున్నారు. అమికస్ క్యూరీ ఇచ్చే సూచనల ఆధారంగా కొన్ని ఆదేశాలు ఇవ్వనున్నట్లు కోరింది. సిండికేట్ నేరగాళ్లు ఆఫ్‌షోర్ లొకేషన్ల నుంచి ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నారని సీబీఐ తన రిపోర్టులో చెప్పినట్లు జస్టిస్ కాంత్ పేర్కొన్నారు. కేంద్రం, సీబీఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. కేంద్ర హోంశాఖకు చెందిన సైబర్ డివిజన్ ఇలాంటి కేసుల్ని డీల్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. హర్యానాకు చెందిన ఓ మహిళ సీజేఐ బీఆర్ గవాయ్‌కి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసును వాదిస్తున్నారు. తప్పుడు కోర్టు ఆదేశాలను చూపిస్తూ నేరగాళ్లు ఫ్రాడ్‌కు పాల్పడినట్లు ఆమె ఆరోపించింది. ఆ వృద్ధ మహిళ నుంచి నేరగాళ్లు కోటికిపైగా లూటీ చేశారు. సీబీఐ, ఈడీ, జుడిషియల్ అధికారులమని చెప్పి ఆడియో, వీడియో కాల్స్‌తో బెదిరించారని ఆమె పేర్కొన్నది. అంబాలాలో ఈ ఘటనపై రెండు కేసులు నమోదు అయ్యాయి.

# పాకిస్థాన్ అణ్వాయుధాలన పరీక్షిస్తోంది

మొదటి తరువాయి

చైనా సహా ఇతర దేశాలు వేగంగా తమ అణు సామర్థ్యాలను పెంచుకుంటున్నాయని చెప్పారు. అణ్వాయుధ సామర్థ్యంలో అమెరికా, రష్యా, చైనా ఐదేళ్లలోపు సమానస్థాయికి చేరుకునే అవకాశముందని అభిప్రాయపడ్డారు. అందుకే మళ్లీ అణ్వాయుధ పరీక్షలను తిరిగి ప్రారంభించాల్సి వచ్చిందని వివరించారు.

# టిప్పర్ వేగమే కొంప ముంచింది

మొదటి తరువాయి

ఉన్న టిప్పర్ డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం ఈ దుర్ఘటన జరిగిందని ప్రత్యక్ష సాక్షులు చెప్పినట్లుగా సంస్థ పేర్కొంది. సోమవారం తెల్లవారు జామున 4.40 గంటల ప్రాంతంలో తాండూరు నుంచి బయలుదేరిన ప్రైవేట్ హైర్ ఎక్స్‌ప్రెస్ బస్‌ను ఇందిరానగర్ సమీపంలో కంకర లోడ్‌తో ఎదురుగా వచ్చిన టిప్పర్ ఢీకొట్టిన విషయం తెలిసిందే. దాంతో బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. టిప్పర్ లారీ ఢీకొట్టడం బస్‌పై ఒరిగిపోవడంతో అందులో ఉన్న కంకర అంతా బస్‌లో ఉన్న ప్రయాణికులపై పడిపోయింది. దాంతో ఎక్కువ మంది ప్రయాణికులు ఊపిరాడక ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో బస్ డ్రైవర్ దస్తగిరి సైతం ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం తర్వాత ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుష్రో షా ఖాన్, ఆపరేషన్స్ ఇన్‌చార్జి ఈడీ శ్రీధర్, రంగారెడ్డి రీజినల్ మేనేజర్ శ్రీలత, ఇతర సీనియర్ అధికారులు ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను ముమ్మరం చేసినట్లు వివరించింది. గాయపడిన 25 మందికి మెరుగైన చికిత్స అందించాలని అధికార బృందం, అక్కడి డాక్టర్లను కోరిందని చెప్పింది. చనిపోయిన 19 మందిలో 5 గురు మహిళలు, 14 మంది పురుషుల మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి వారి బంధువులకు అప్పగించడం జరిగిందని చెప్పింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మృతి చెందిన వారికి ఒక్కొక్కరికి ప్రభుత్వం తరుపున రూ.5 లక్షలు, ఆర్టీసీ నుంచి రూ.2లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించినట్లు తెలిపింది. గాయపడిన వారికి రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ప్రకటించిందని.. అలాగే, వాహనం ఇన్సురెన్స్ పాలసీ ద్వారా బాధితులకు తగిన మొత్తంలో పరిహారం చెల్లించడం చెప్పింది. ఈ దురదృష్టకర సంఘటనలో చనిపోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ఆర్టీసీ ఆకాంక్షించింది.

# చేవెళ్ల ప్రమాదంలో ఇరుకు రోడ్డు కూడా ఓ కారణం

మొదటి తరువాయి

మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. వరుస ప్రమాదాలు, నివారణా చర్యలపై జూమ్ వేదికగా నిర్వహించిన ఈ కీలక భేటీలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి , జేటీసీలు, డీటీసీలు, ఇతర రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయాలి. రవాణాశాఖ అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీరియస్‌గా, క్రియాశీలంగా ఉండాలి. లారీలు ఇసుక, దస్టును తరలిస్తే.. టార్పాలిన్లు కప్పి ఉంచాలి. రైతులు ధాన్యం తరలింపు వాహనాలపై వేధింపులకు పాల్పడొద్దు. వాణిజ్య, సరుకు రవాణా, ప్రయాణికుల వాహనాలను క్షుణ్నంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. ఘటన జరిగినప్పుడే దాడులు చేయడం కాదు.. నిరంతరం కార్యాచరణ ప్రణాళిక ఉండేలా కఠినంగా వ్యవహరించాలి. రవాణాశాఖ పట్ల ప్రజలు, ప్రభుత్వంలో గౌరవం పెంపొందించేలా ఉద్యోగులు పనిచేయాలి. సమర్థంగా పనిచేయండి.. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు. అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ప్రతి జిల్లాలో కఠినంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చు. డీటీసీ, ఆర్టీవోలు ఇతర రవాణా శాఖ అధికారులు ఒక్కో జిల్లాలో మూడు బృందాలుగా ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షించాలి.

# దూసుకొచ్చిన మృత్యువు

మొదటి తరువాయి

ఏడుగురు మృతి చెందారు. ఈ ప్రమాదంలో మృత్తుల సంఖ్య 24 కు చేరింది. ఎక్స్ ప్రెస్ బస్సే అయినప్పటికీ పల్లె వెలుగు పేరిట నడపడం, ప్రతి స్టాపులో ఆపుతు రావటంతో విద్యార్థులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో ఎక్కారు. కంకర్ లోడుతో వెళ్తున్న టిప్పర్ మీర్జాగూడ టర్నింగ్ పాయింట్ లో స్పీడును కంట్రోల్ చేయలేకపోవడంతో అదుపుతప్పి బస్సును ఢీ కొట్టింది. ఆపై రోడ్డుపై గుంత ఉండటంతో అదుపుతప్పి టిప్పర్ అలాగే బస్సు మీద ఒరిగిపోయింది. బస్సు ఫస్ట్ ట్రిప్ కావడంతో బస్సులో అధిక సంఖ్యలో 72 మంది ప్రయాణికులు ఎక్కారు. బస్సు మిర్జాగూడ మలుపుకు చేరుకోగానే చేవెళ్ల నుండి మన్నెగూడ వైపు వెళుతున్న టిప్పర్ ప్రమాదం దాటికి బస్సు ముందు సగ భాగం ఒకవైపు పూర్తిగా ధ్వంసమయ్యింది. బస్సు, టిప్పర్ డ్రైవర్లు అక్కడికక్కడే మృతి చెందారు. ఘటన గురించి సమాచారం అందుకున్న అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూర్పుకుపోయిన క్షతగాత్రులను బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలం వద్ద బస్సులో దృశ్యాలు హృదయవిధారకంగా మారింది. తమను కాపాడాలంటూ కంకరలో కూరుపుకుపోయిన వాళ్ళు వేడుకోవడం అచేతనంగా కొందరు పడి ఉండటం కలవరపాటుకు గురిచేసింది. ఈ ప్రమాదంలో తొలుతా 19 మంది మరణించినట్లు అధికారులు ప్రకటించారు. మరో 32 మందికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వాళ్లలో పలువురు పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య 24 కు పెరిగింది. కంకర టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఘోరం జరిగినట్లు తెలుస్తుంది. టిప్పర్ అతివేగం వల్ల ఈ ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమిక అంచనకు వచ్చారు. మితిమీరిన వేగంతో దూసుకొచ్చిన టిప్పర్ అదుపుతప్పి బస్సుపై బోల్తా పడిందని పోలీసులు ధ్రువీరించారు. కంకర మొత్తం బస్సులో ఉన్న ప్రయాణికులపై పడిపోవడంతో ఈ తీవ్రతతో ప్రాణ నష్టం ఎక్కువైందని తెలుస్తుంది. ప్రమాద సమయంలో బస్సులో 72 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. ఆదివారం సెలవు కావడంతో సోమవారం హైదరాబాదు ఉద్యోగాలకు కళాశాలలకు వెళ్లాల్సిన ఉద్యోగులు విద్యార్థులు వ్యాపారులు ఉదయం తాండూర్ నుంచి హైదరాబాద్ వెళ్లాల్సిన ట్రైన్ మిస్



కావడంతో కూడా కొంతమంది ప్రయాణికులు ఈ ఆర్టీసీ బస్సును ఎక్కి మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదంలో విద్యార్థులు, ఉద్యోగులే ఎక్కువగా ఉన్నారు. మొత్తం 24 మంది మృతుల్లో 10 మంది మహిళలు, ఓ చిన్నారి 13మంది పురుషులు (ఇద్దరు డ్రైవర్లు సహా)ఉన్నారు. మృతుల్లో 6 నెలల పసికందు,ఆమె తల్లి కూడా ఉండటం హృదయం కలిచివేసింది. కేబిన్ లలో ఇరుక్కుపోయిన టిప్పర్, బస్సు డ్రైవర్ ల మృతదేహాలను బయటకు తీశారు. జెసిబి సహాయంతో కంకరను పూర్తిగా తొలగించి మరో 15 మంది ప్రయాణికులను కాపాడారు. ఈ ప్రమాదం వల్ల చేవెళ్ల-వికారాబాద్ బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో అధికారులు ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

ఈ ప్రమాదంలో ఆర్టీసీ బస్సు డ్రైవర్ దస్తగిరి బాబా (35), మహారాష్ట్రకు చెందిన టిప్పర్ డ్రైవర్ ఆకాష్ కాంబ్లే (24) మృతి చెందగా ఆర్టీసీ బస్ కండక్టర్ రాధా గాయాలతో చికిత్స పొందుతున్నారు. టిప్పర్ డ్రైవర్ ఆకాష్ కాంబ్లే సంగారెడ్డి జిల్లా ఇస్మాయిల్ ఖాన్ పేట్ లో నివాసమంటూ మహబూబ్నగనివాసమంటూ మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన లచ్చ నాయక్ వద్ద గత 10ఎళ్లుగా డ్రైవర్ గాపనిచేస్తున్నాడు. పఠాన్ చెరువు కంక్రీట్ మిల్లు నుంచి కంకర లోడును వికారాబాద్ కు తీసుకువెళు న్నారుతీసుకువెళ్తున్నారు ఆ సమయంలో. ఆ సమయంలో టిప్పర్ లోనే ఉన్న ల టిప్పర్ లోనే ఉన్న లచ్చానాయక్ గాయాలతో వికారాబాద్ లో చికిత్స పొందుతున్నాడు. 14 మంది గాయపడినవారు పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కళాశాలలో చికిత్స పొందుతున్నారు. ఒకరికి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఇద్దరు చేవెళ్ల ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారిలో గంగారం తండాకు చెందిన తారాబాయి (45), హైదరాబాదు బోరబండ కు చెందిన కల్పన(45), గోగుల గుణమ్మ (60), కర్ణాటక రాష్ట్రం భానూర్ కు చెందిన నాగమణి (55), యాలాలకు చెందిన గుర్రాల అబిత, తాండూర్ కు చెందిన షేక్ ఖలీల్ హుస్సేన్ (76), తబస్సుమ్ జహాన్(38),తాలియా బేగం, కూడుగుంట బందప్ప, లక్ష్మి, ముస్కాన్, తనుషా, సాయిప్రియ, నందినిలు ఉన్నారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

మృతుల కుటుంబాలకు 5లక్షల ఎక్స్ గ్రెషియా :పొన్నం

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ఘోర రోడ్డు ప్రమాదంలో24 మంది ప్రయాణికులు మృతి చెందారు. ప్రమాద ఘటన తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ, ప్రభుత్వ చీఫ్ విప్ పట్టణ మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే,చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి క్షతగాత్రులను పరామర్శించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఫోన్లో మాట్లాడారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు 5 లక్షల చొప్పున రాష్ట్రప్రభుత్వం ఎక్స్గ్రేషియా ప్రకటించినట్టు వెల్లడించారు. క్షతగాత్రులకు 2లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని, అయినా మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారని ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు 2లక్షల చొప్పున, గాయపడిన వారికి 50 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్లు ఎంపీ తెలిపారు.

# కమీషన్లు రావనే ప్రాజెక్టుపై అశ్రద్ధ

మొదటి తరువాయి

చిల్లర మాటలు మానుకోవాలని హితవు పలికారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాంతంపై సీఎం రేవంత్‌రెడ్డి జియో ఫిజికల్ సర్వే నిర్వహించారు.ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టు 1983లో మంజూరైందని, ఇప్పటికీ పూర్తికాకపోవడం బాధాకరమని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా మన్నేవారిపల్లెలో పర్యటించిన సీఎం.. హెలీ మాగ్నటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న సర్వే హెలికాప్టర్, అధునాతన పరికరాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు చేయడం కష్టంగా మారిందని, పనులపై భారత రాష్ట్ర సమితి నాయకులు రాజకీయం చేయడం తగదని అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. టన్నెల్ పనులు పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. ప్రాజెక్టు మంజూరు చేసినప్పుడు టన్నెల్ పనుల అంచనా విలువ రూ.1,968 కోట్లు. రెండు దశాబ్దాలుగా సాగుతున్న టన్నెల్ పనుల్లో ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడేనాటికి 30 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయింది. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో మిగతా 10కి.మీ టన్నెల్ పూర్తి చేయలేదు. పెద్దగా కమిషన్లు రావని ఈ ప్రాజెక్టును పక్కకు పెట్టారు. ఏపీలో జగన్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడును విస్తరిస్తుంటే కేసీఆర్ చూస్తూ ఊరుకున్నారు. రూ.2 వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లాలకు నీరు అందేది. ఈ ప్రాజెక్టు పూర్తయితే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందనే దురుద్దేశంతో పట్టించుకోలేదు. కృష్ణా నది మీద చేపట్టిన అన్ని ప్రాజెక్టులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. గత పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు కేసీఆర్ ప్రభుత్వం రూ.1.86 లక్షల కోట్లు చెల్లించింది. ఆ మొత్తంలో కాళేశ్వరం కాంట్రాక్టర్లకే రూ.1.06 లక్షల కోట్లు చెల్లించారు. గత పదేళ్లలో ఏపీ ప్రభుత్వం కృష్ణా నదిపై ఎన్నో ప్రాజెక్టులు చేపట్టి పూర్తి చేసింది. తెలంగాణలో మాత్రం కేసీఆర్ ప్రభుత్వం కృష్ణానదిపై ప్రాజెక్టులు పూర్తి చేయలేదని రేవంత్‌రెడ్డి అన్నారు.గత పదేళ్లలో ఏ ప్రాజెక్టునూ కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు ఆయా ప్రాజెక్టులపై ఏపీ అభ్యంతరం చెబుతోందని పేర్కొన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్లే ఆంధ్రప్రదేశ్‌కు అలుసైపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉండి ఉంటే టన్నెల్ పనులు ఎప్పుడో పూర్తయ్యేవని చెప్పుకొచ్చారు. ఎస్ఎల్‌బీసీని గత కేసీఆర్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. కమిషన్లు రావని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎస్ఎల్‌బీసీని పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 10 కిలోమీటర్లు కూడా టన్నెల్ పనులు పూర్తికాలేదని చెప్పుకొచ్చారు. టన్నెల్ పూర్తి చేస్తే కాంగ్రెస్‌కు పేరొస్తుందనే కారణంతోనే గాలికొదిలేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 టీఎంసీల తరలింపు, 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 1983లో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు మంజూరైందని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎస్ఎల్‌బీసీ టన్నెల్-1, టన్నెల్-2 పనులను ప్రారంభించారని చెప్పుకొచ్చారు. రూ.1968 కోట్లతో టెండర్లు పిలిచారని గుర్తుచేశారు. ఈ దేశంలోనే తొలిసారిగా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌కు టన్నెల్ బోర్ మిషన్‌ని ఉపయోగించారని వివరించారు. 2014 వరకు కిలోమీటరు వరకు టన్నెల్ పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత కేసీఆర్ హయాంలోని పదేళ్లలో పది కిలోమీటర్ల వరకు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇప్పుడు తమ ప్రభుత్వంలో గ్రావిటీ ద్వారా నల్గొండకు నీళ్లు తీసుకెళ్లాలను కుంటే అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ప్రపంచంలో 40 కిలోమీటర్ల టన్నెల్ ఎక్కడా లేదని చెప్పుకొచ్చారు. ఎస్-ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తయితే తెలంగాణకు ఆ రికార్డు దక్కుతుందని ఉద్ఘాటించారు. ఆనాడు రూ.2 వేల కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టు పూర్తయ్యేదని స్పష్టం చేశారు. ఇప్పుడు పెరిగిన అంచనాలతో రూ.4600 కోట్ల మేర ఖర్చవుతోందని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడమే కాదని.. కృష్ణా నదిపై ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ పదేళ్లలో రూ.1.86 లక్షల కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చారని ఫైర్ అయ్యారు. అందులో రూ.1.5 లక్షల కోట్లు కాళేశ్వరం కోసమే ఖర్చు చేశారని మండిపడ్డారు. కృష్ణాలో తెలంగాణ వాటాని మనం తీసుకోకపోవడం వల్ల ఆ నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతోందని చెప్పుకొచ్చారు. 299 టీఎంసీలు చాలని ఆనాడు హరీశ్‌రావు సంతకం పెట్టి వచ్చారని ధ్వజమెత్తారు. తెలంగాణ వాటా మనకు దక్కాల్సిందేనని ట్రిబ్యునల్‌లో ఈ విషయంపై తాము వాదనలు వినిపిస్తూ ఒక కొలిక్కి తీసుకొస్తున్నామని వివరించారు. ఇంత తక్కువ ఖర్చుతో 30 టీఎంసీల నీటిని తీసుకెళ్లే ప్రాజెక్టు దేశంలో ఎక్కడా లేదని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పనులు మొదలు పెట్టామని తెలిపారు. అయితే, ఈ పనుల నేపథ్యంలో దురదృష్టవశాత్తూ 8 మంది కార్మికులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు బాధ ఉన్నా.. ఆ కుటుంబాలను ఆదుకుని పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆర్మీలో ఉన్న పరిచయాలతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముంపునకు గురవుతున్న మర్లపాడు, కేశ్యతండా, నక్కలగండి తండా ప్రజలను ఆదుకుని, డిసెంబర్ 31వ తేదీలోగా సమస్యలని పరిష్కరిస్తామని మాటిచ్చారు. ఇప్పుడు కాకపోతే ఈ ప్రాజెక్టును ఇంకెప్పుడూ పూర్తి చేసుకోలేమని చెప్పుకొచ్చారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా పరిష్కరించి ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేసుకోకపోతే నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజలకు తీరని నష్టం కలుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# పేదలపై బుల్‌డోజర్లు అడ్డుకుందాం

మొదటి తరువాయి

హైడ్రా బాధితుల బాధను చూస్తే ప్రతి ఒక్కరికి కళ్లల్లో నీళ్లు వస్తాయన్నారు. హైడ్రా పేరుతో వేలాది మంది ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చిందని కేటీఆర్ అన్నారు. హైడ్రా అనే రాక్షసి మాయం కావాలంటే ఈ నెల 11న కారు గుర్తుకు ఓటేయాలని సూచించారు. ప్రతి పేద వాడికి మేం అండగా నిలబడతాం.. బుల్డోజర్లకు అడ్డంగా పడుకుంటామని స్పష్టం చేశారు. సునీతమ్మకు అండగా నేనున్నా.. కేసీఆర్ ఉన్నారు.. పక్కనే తెలంగాణ భవన్ ఉందని తెలిపారు. అర్ధరాత్రి ఫోన్ చేసినా అర్ధగంటలో మీ వద్దకు వస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ వాళ్లు భయపెడితే.. మేం వచ్చి వాళ్ల సంగతి తేలుస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ తిరిగి ఈ రాష్ట్రానికి నాయకత్వం వహించాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు. ఒక్కరిని కూడా మోసం చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విడిచిపెట్టలేదని అన్నారు. కాంగ్రెస్ హామీలు ఇచ్చి రెండేళ్లైంది.. ఇంకా అమలు కావట్లేదని తెలిపారు. స్కూటీలు రాలేదు.. ఇందిరమ్మ ఇల్లు రాలేదు.. రూ.4వేలు పెన్షన్ రాలేదు.. ఏ ఒక్క హామీ అమలు కాలేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్క ఛాన్స్ ఇస్తేనే 160 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. రేవంత్‌కు ఒక్క ఛాన్స్ ఇస్తే పేదల ఇళ్లు కూలగొట్టారు.. మహిళలను మోసం చేశారని.. హైదరాబాద్‌ను బర్‌బాద్ చేశాడు.. రియల్ ఎస్టేట్‌ను నాశనం చేశారు.. ఫస్ట్ ప్లేస్‌లో ఉన్న తెలంగాణను లాస్ట్ ప్లేస్‌కు దిగజార్చారని అన్నారు. రైతులను, కౌలు రైతులను, రైతు కూలీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. ఢిల్లీకి పంపేందుకు పైసలు ఉన్నాయి కానీ.. పేదలకు ఇచ్చేందుకు మాత్రం పైసలు లేవని విమర్శించారు. రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకునేందుకు రూ.100 కోట్లు రాహుల్ గాంధీకి పంపిస్తున్నారని అన్నారు. తమ వద్ద నిధులు లేవని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారని తెలిపారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి బహిరంగంగా ఈ మాటలు చెప్పారని చెప్పారు. మరో ఎమ్మెల్యే వంద కోట్లు కావాలంటూ ప్రపంచ బ్యాంక్‌కు అప్లికేషన్ పెట్టుకున్నారని తెలిపారు. కంటోన్మెంట్‌లో రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు చెప్పారన్నారు. ఇప్పటి వరకు ఆ నియోజకవర్గానికి ఒక్క పైసా కూడా విడుదల చేయలేదని మండిపడ్డారు. అక్కడ చేయని అభివృద్ధి.. జూబ్లీహిల్స్ ఎలా చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు రూ.4వేలు ఇస్తామని చెప్పి మాట తప్పారని కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు. నోటిఫికేషన్‌లు లేవు కానీ.. లూటిఫికేషన్ మాత్రం చేస్తున్నారుని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇర్విన్ జడ్పీహెచ్ఎస్ లో నషా ముక్త్ భారత్ కార్యక్రమం

## డ్రగ్స్ ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన అధికారులు




**ఆమనగల్లు, నవంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా ఇర్విన్ జడ్పీహెచ్ఎస్ హై స్కూల్‌లో నషా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పర్వతాలు, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీమతి రాధిక, పోలీస్ శాఖకు చెందిన కానిస్టేబుళ్లు శ్రీ మనోజ్ కుమార్, శ్రీ మహేష్, జిల్లా మాదకద్రవ్యాల అవగాహన ప్రతినిధి శ్రీ సతీష్ కుమార్, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు శ్రీమతి నాగమణి, శ్రీమతి కళావతి, శ్రీమతి లలిత పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ శ్రీ మనోజ్ కుమార్ మాదకద్రవ్యాల వల్ల వ్యక్తిగత జీవితంలో కలిగే నష్టాలను వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న డ్రగ్స్ కేసులపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. “డ్రగ్స్ అంటే ఏమిటి? వాటి వాడకంతో కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలు ఏమిటి?” అనే అంశాలపై శ్రీ సతీష్ కుమార్ సమగ్రంగా వివరించారు. ‘ఈ వయసులోనే డ్రగ్స్ ప్రమాదాల గురించి తెలుసుకుంటే, అలాంటి అలవాట్లకు దూరంగా ఉండగలరు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారి జీవితం నాశనమవుతుంది. అందువల్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి,” అని ఆయన సూచించారు. అదేవిధంగా, పీడీఎఫ్ రూపంలో రూపొందించిన అవగాహన సమాచారాన్ని విద్యార్థులకు చూపించి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమం అంతటా విద్యార్థుల్లో చైతన్యం, జాగ్రత్త, బాధ్యత గల దృక్పథం పెంపొందించేందుకు అధికారులు కృషి చేశారు.

## మీర్జాగూడ బస్సు ప్రమాదం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన

**జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి**



**ఆమనగల్లు, నవంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద జరిగిన ఘోర బస్సు రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. టిప్పర్‌లో ఉన్న కంకర బస్సుపై పడిపోవడంతో 21 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటనపై తెలంగాణ రాష్ట్ర బీజేపీ నాయకులు, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. “ఈ ఘటన అత్యంత దురదృష్టకరం. 21 మంది అమాయక ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం హృదయవిదారకమైన విషయం. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను,” అని ఆయన పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని, వారికి ఆర్థిక, సామాజిక పరంగా భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ‘ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. రవాణా భద్రతపై మరింత దృష్టి పెట్టాలి,” అని ఆచారి సూచించారు.

## చేవెళ్ల బస్సు ప్రమాదంపై నీల రవీందర్ దిగ్భ్రాంతి



**షాద్ నగర్, నవంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
చేవెళ్ల మీర్జాగూడ వద్ద జరిగిన బస్సు రోడ్డు ప్రమాదంలో 21 మంది మృతి చెందడం దురదృష్టకరమని సామాజిక కార్యకర్త, రంగా రెడ్డి జిల్లా యువజన సంఘం కోశాధికారి నీల రవీందర్ అన్నారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.


## వినియోగదారుల దినోత్సవం సందర్భంగా తూప్రాన్‌లో సమావేశం

**-ఐదు మండలాల నుంచి వచ్చిన 23 ఫిర్యాదులు స్వీకరణ**



**తూప్రాన్, నవంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మెదక్ జిల్లా తూప్రాన్ డివిజన్ పరిధిలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డివిజన్‌కు చెందిన ఐదు మండలాల నుంచి వచ్చిన వినియోగదారులు పాల్గొన్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు ప్రత్యక్షంగా స్వీకరించారు. అధికారుల ప్రకారం, మొత్తం 23 ఫిర్యాదులు అందగా, వాటిలో అత్యధికంగా తూప్రాన్ మండలానికి చెందినవి 19గా నమోదయ్యాయి. మిగిలిన ఫిర్యాదులు మాసాయిపేట్, వెల్దుర్తి, కాళ్లకల్, శివంపేట్ మండలాల నుంచి వచ్చాయి. ఈ సమావేశంలో తూప్రాన్ డివిజన్ డివిజనల్ ఇంజినీర్ శ్రీ రాజు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ శ్రీనివాస్, తూప్రాన్ ఏఈ వెంకటేష్, మాసాయిపేట్ ఏఈ మనోహర్, వెల్దుర్తి ఏఈ పెంటయ్య నాయక్, కాళ్లకల్ ఏఈ రాజకుమార్, శివంపేట్ ఏఈ నరేందర్, కార్యాలయ ఏఈ రణవీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

## మిషన్ భగీరథ పైప్ లీకేజీ



**డిండి నవంబర్ 03. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా డిండి మండలపరిధిలో కందుకూరు వాగు లో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల 400 డిఎల్ లైన్ మరియు వావికోల్ వాగు లో ఉన్న 300 డియల్ పైప్ లైన్ లీకేజీ కి గురయ్యాయిందని మిషన్ భగీరథ ఏఈ వివేక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నీటి ప్రభావం తగ్గిన తర్వాత రిపేర్ వర్క్ చేస్తామని అందువలన బౌండ్లపల్లి 70 ఎం ఎల్ డి డబ్ల్యూటీపి కింద సరఫరా అయ్యే చందంపేట -54 గ్రామాలు, నేరేడుగొమ్ము - 11 గ్రామాలు, గుండ్లపల్లి - 66 గ్రామాలు, దేవరకొండ -13 గ్రామాలకు నీటి సప్లై కి అంతరాయము కలుగుతుంది. వాగు ప్రభావం తగ్గగానే మరమ్మత్తులు చెప్పడతారని దీని మరమ్మత్తులకి కొన్ని రోజుల సమయం పడుతుంది. కావున తగిన ప్రత్యామ్నాయ నీటి సరఫరా మార్గం చూసుకోవాల్సింది గాఏఈ తెలియజేశారు.

## చేప పిల్లల పంపిణి పై ప్రత్యేక సమావేశం

**మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్:- నవంబర్ 03. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నవంబర్ 3. చేపపిల్లల పంపిణీ కార్యక్రమంపై హైదరాబాద్ నుంచి జిల్లాకలెక్టర్ లు, సంబంధిత ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన పశుసంవర్ధక శాఖామంత్రి వాకాటి శ్రీహరి..., మహబూబాబాద్ జిల్లాకలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, అధికారులు...

## కదిలిన వెంగళ్ రావు నగర్ డివిజన్ మహిళా శ్రేణులు..

**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళల భారీ ర్యాలీ..**



**జూబ్లీహిల్స్, నవంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వెంగళ్ రావు నగర్ డివిజన్ కృష్ణకాంత్ పార్క్ నుండి యూసఫ్ గూడ చౌరస్తా మీదుగా మధురానగర్ వరకు దాదాపు 3 కి.మీ మేర ర్యాలీ జరిగింది.
మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమ, బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా, స్థానిక కార్పొరేటర్ దేదీప్య తో కలిసి ర్యాలీలో జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపినాథ్ పాల్గొన్నారు. సునీత గోపినాథ్ విజయమే లక్ష్యంగా బిఆర్ఎస్ శ్రేణుల క్షేత్రస్థాయి ప్రచారం చేశారు.
జూబ్లీహిల్స్ ఎన్నికతోనే కాంగ్రెస్ అరాచక పాలనకు అంతం మొదలవుతుందని, కాంగ్రెస్ సెటిల్మెంట్ దందాల పార్టీ కాదనీ, అభివృద్ధి, సంక్షేమం అందించే బిఆర్ఎస్ రావాలనీ ఆకాంక్షించారు. తులం బంగారం హామీ ఏమైందనీ, మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలంటున్న తెలంగాణ ప్రజలు కోరుతున్నారు. 500 కు గ్యాస్ సిలిండర్ హామీ ఏమైందని ప్లేకార్డు ప్రదర్శన చేశారు. మహిళలకు ఇస్తామన్న 2500 ఎక్కడ పోయాయని అంటూ శ్రేణుల ర్యాలీలో మహిళలు ప్రశ్నించారు.

## మహిళల రక్షణే షీ టీమ్స్ లక్ష్యం: సీపీ గౌష్ ఆలం

**-అక్టోబర్‌లో 42 అవగాహన కార్యక్రమాలు**
**- 38 మంది పోకిరీలపై చర్యలు**




**కరీంనగర్, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహిళలు, యువతులు, బాలికల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, వేధింపులకు గురైన వారు భయపడకుండా పోలీసులను సంప్రదించాలని జిల్లా పోలీస్ కమిషనర్ శ్రీ గౌష్ ఆలం ఐపిఎస్ సూచించారు. షీ టీమ్స్‌తో పాటు యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు నిరంతరం పనిచేస్తున్నాయని తెలిపారు. అక్టోబర్ నెలలో జిల్లాలో 42 అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, 70 హాట్‌స్పాట్‌లలో నిఘా పెట్టి 38 మంది పోకిరీలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. 13 మందికి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. 8 క్రిమినల్, 2 పెట్టీ కేసులు నమోదు చేశారు. వేధింపులు ఎదురైన విద్యార్థినులు, మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, టీ. సేఫ్ యాప్ వినియోగించాలని సూచించారు. డయల్ 100 లేదా 8712670759 ద్వారా సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. మహిళల భద్రతకు ఎలాంటి రాజీ ఉండదని, నిందితులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గురుకుల కళాశాల సందర్శించిన డా.జి.చిన్నారెడ్డి

**విద్యార్థులతో భోజనం, సమస్యలపై సమీక్ష**



**షాద్‌నగర్, నవంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్‌నగర్ పట్టణంలోని కమ్మదనం శివారులో నూర్ ఇంజనీరింగ్ కళాశాల భవనంలో నిర్వహిస్తున్న నాగర్‌కర్నూల్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల డిగ్రీ కళాశాలను తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సీఎం ప్రజావాణి ఇంచార్జ్ డా.జి.చిన్నారెడ్డి సందర్శించారు. కళాశాలలో విద్యార్థులపై ప్రిన్సిపల్ శైలజ ప్రవర్తనపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో, విద్యార్థులు, స్టాఫ్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, మెనూ అమలును పరిశీలించారు. “ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తోంది. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ద్వారా విద్యా అవకాశాలు విస్తరిస్తోంది. ఇకపై మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, ఉత్తమ విద్య అందించేందుకు మరింత కృషి చేస్తాం,” అని డా.చిన్నారెడ్డి పేర్కొన్నారు. ప్రిన్సిపల్ శైలజపై ఇప్పటికే ప్రభుత్వం చర్యలు తీసుకుందని, విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరంగా చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

## వాగులో చిక్కుకున్న గొర్రెల కాపరులకు నిత్యావసర వస్తువులు అందజేత.



**దేవరకొండ**
**నవంబర్ 03. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా డిండి మండల పరిధిలో గల గోనబోయినపల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరులు నలుగురు దుందుభి ప్రవాహం ప్రాంతం సిద్దాపూరం సరిహద్దు లో గొర్రెలు మేపడానికి వెళ్లారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఆ ప్రాంతంలో చిక్కుకొని పోయారు వారి వద్ద తినడానికి సరిపడా నిత్యవసర వస్తువులు అయిపోయినవి. ఈ విషయాన్ని స్థానిక మండల తాహాసిల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్ కు గొర్రెల కాపరుల విషయం గ్రామస్తులు సోమవారం నాడు తెలియజేశారు ఈ విషయాన్ని తాహాసిల్దార్ ఆర్డీవో రమణారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు ఆర్డీవో స్పందించి నీటి వరద ప్రవాహం ఎక్కువగా ఉండటం వలనడ్రోన్ సహాయం తో నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి, మండల తాహాసిల్దార్ శ్రీనివాస్ గౌడ్, ఎస్సై బాలకృష్ణ, పోలీస్ సిబ్బంది, బద్దెల శ్రీనివాస్ యాదవ్, ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అయ్యప్ప గుడి నిర్మాణానికి శ్రీనివాసరెడ్డి భారీ విరాళం


**విగ్రహ ప్రతిష్ఠ కలశం వేలంపాటలో 4.60 లక్షలు చెల్లింపు**



**కాల్వ శ్రీరాంపూర్, నవంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పాండవుల గుట్టపై నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయానికి వెన్నంపల్లి గ్రామానికి చెందిన శ్రీ జిన్న శ్రీనివాసరెడ్డి అత్యంత విశేషంగా దాతగా నిలిచారు. గుడి నిర్మాణానికి వచ్చిన మొత్తం ఖర్చులో 26 శాతం తనవంతుగా విరాళంగా అందించారు. విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా నిర్వహించిన కలశము కొబ్బరికాయ వేలంపాటలో శ్రీనివాసరెడ్డి 4,60,000 చెల్లించి కలశాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయన కుటుంబానికి ఆయురారోగ్యాలతో, శాంతి సంపదలతో చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. అయ్యప్ప స్వామి ఆలయం నిర్మాణం భక్తుల అంకితభావాన్ని ప్రతిబింబిస్తోందని, శ్రీనివాసరెడ్డి సేవా దృక్పథం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని భక్తులు అభిప్రాయపడ్డారు.

# అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ రావు

**-పూర్ణకుంభ స్వాగతం, ప్రత్యేక పూజలు**





**కాల్వ శ్రీరాంపూర్, నవంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పాండవులగుట్టపై నూతనంగా నిర్మించిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం శోభాయమానంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణ రావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక భక్తజనం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తి, శ్రద్ధ, సామూహిక సమర్పణకు ప్రతిరూపంగా నిలిచింది. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని భక్తులు ఆకాంక్షించారు.

# తూప్రాన్ కోర్టు భవనానికి నిధుల కోసం వినతి

**-న్యాయవాదుల వినతిపై స్పందించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు**



**తూప్రాన్, నవంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తూప్రాన్ కోర్టు భవనానికి అవసరమైన మరమ్మత్తుల అంశంపై న్యాయవాదుల బృందం సోమవారం మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. తూప్రాన్‌లోని పాత మండల పరిషత్ కార్యాలయాన్ని కోర్టు భవనంగా ఉపయోగిస్తున్న నేపథ్యంలో, భవన పరిస్థితిపై వివరాలు అందించారు. వినతిని పరిశీలించిన ఎంపీ వెంటనే సానుకూలంగా స్పందించి, జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి భవన స్థితిగతులపై సమాచారం పొందారు. ఎంపీ లాడ్స్ నిధుల నుంచి 15 లక్షలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. త్వరలో తూప్రాన్‌కు స్వయంగా వచ్చి కోర్టు భవనాన్ని పరిశీలించి, మరమ్మత్తు పనులకు పూర్తి సహకారం అందిస్తానని ఎంపీ తెలిపారు. న్యాయవాదులు ఎంపీ స్పందనపై కృతజ్ఞతలు తెలిపారు.

# వొకేషనల్ కోర్సెస్ పరిజ్ఞానం పై పాఠశాల స్థాయిలో కాంపిటీషన్స్

**కోడుమూరు నవంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కోడుమూరు పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు ఒకేషనల్ ఐటీ మరియు అప్పారెల్ మేడ్ అప్స్ గ్రూపులకు సంబంధించిన పరిజ్ఞానం పై కాంపిటీషన్ నిర్వహించారు. కాంపిటీషన్లో గెలిచిన విద్యార్థులు కర్నూలు లో జరిగే డిస్ట్రిక్ట్ లెవెల్ కాంపిటీషన్ కి వెళ్తారని ప్రిన్సిపల్ ఆశజ్యోతి తెలిపార. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్లు వరుణ్, ఇంద్రాణి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌కు శాస్త్రీయ సర్వే ప్రారంభం

**ఏరియల్ ఎలక్ట్రోమాగ్నెటిక్ పద్ధతిలో భద్రతా పరిశీలన**





**దేవరకొండ, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రగతికి శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగుతున్న ప్రభుత్వం, నీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేస్తోంది. ఈ క్రమంలో ఎస్-ఎల్‌బీసీ (సజ్జల కలువ బీహెవియర్ కెనాల్) టన్నెల్ నిర్మాణ భద్రతను సమగ్రంగా పరిశీలించేందుకు ఏరియల్ ఎలక్ట్రోమాగ్నెటిక్ (హెలిబోర్న్ మాగ్నెటిక్) సర్వేను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్, అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ సమక్షంలో నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌జీఆర్ఐ) ఆధ్వర్యంలో ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ "ఈ సర్వేలో భాగంగా 200 కిలోమీటర్ల మేర హెలికాప్టర్ ఫ్లైయింగ్ షెడ్యూల్ రూపొందించాం. 24 మీటర్ల వ్యాసంతో ఉన్న ప్రత్యేక ట్రాన్స్‌మిటర్ సాయంతో భూమి అడుగున 1000 మీటర్ల లోతు వరకు జియోలాజికల్ డేటా సేకరిస్తాం. టన్నెల్ మార్గంలో ఉన్న షీర్‌జోన్‌లు, నీటి ప్రవాహాలు, భూగర్భ లోపాలను ఖచ్చితంగా గుర్తించవచ్చు. ఇది ప్రపంచ స్థాయి ఇంజినీరింగ్ ప్రాజెక్టుగా నిలుస్తుంది," అని వివరించారు. 2025 ఫిబ్రవరిలో జరిగిన దుర్ఘటనలో 8 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం అత్యంత జాగ్రత్తలు తీసుకుంటోందని తెలిపారు. సాంకేతిక కమిటీ సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించిందని, లెఫ్టినెంట్ జనరల్ హర్పాల్ సింగ్‌ను ప్రత్యేక సలహాదారుగా, కర్నల్ పరక్షిత్ మెహ్రాను టన్నెల్ నిపుణుడిగా నియమించారని గుర్తు చేశారు. 'టన్నెల్ నిర్మాణం విజయవంతమైతే, తెలంగాణ రాష్ట్రం ప్రపంచ ఇంజినీరింగ్ పటంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదిస్తుంది. ఇది కేవలం నీటి ప్రాజెక్టు మాత్రమే కాదు, తెలంగాణ ప్రజల కలల ప్రాజెక్టు," అని ఎమ్మెల్యే బాలు నాయక్ పేర్కొన్నారు. అచ్చంపేట -దేవరకొండ నియోజకవర్గాల మధ్య అనుసంధానాన్ని మెరుగుపరచేందుకు వంతెనలు, రహదారులు, అనుబంధ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజల అభివృద్ధి, ప్రాజెక్టుల భద్రత, సాంకేతిక నైపుణ్యం – ఈ మూడింటిని సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.

# ప్రభుత్వ భూమిని కాపాడాలని ప్రజావాణిలో ఫిర్యాదు

**-అధికారులపై చర్యలు తీసుకోండి**
**-తెలంగాణ భూముల పరిరక్షణ సమితి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు మచ్చ జంగయ్య,ఉపాధ్యక్షులు గంటీల వెంకటేష్**



**మంచాల నవంబర్ 03 (నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :-**
రంగారెడ్డి జిల్లా,మంచాల మండలం,ఆగపల్లి గ్రామపంచాయతీ శివారు నాగార్జునసాగర్ హైవే సమీపంలోని సర్వేనెంబర్ 191,187 లలో గల ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఏర్పాటు చేసిన ఓ ప్రైవేటు వెంచర్ యజమానిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ భూముల పరిరక్షణ సమితి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు మచ్చ జంగయ్య,ఉపాధ్యక్షులు గంటీల వెంకటేష్ సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి కి ఫిర్యాదు చేసారు.గతంలో రెవెన్యూ అధికారులకు చాలా సార్లు ఫిర్యాదు చేసిన తూతూ మంత్రంగా రెండు రోజులు సర్వే చేసి ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి బోర్డు నాటించారు.ప్రభుత్వ అధికారులను కాదని వెంచర్ నిర్వాహకులు బోర్డుని అక్కడ నుంచి తీసివేయడంతో ఎలాంటి చర్యలు తీసుకోకుండా స్థానిక రెవిన్యూ అధికారులు వెంచర్ యాజమాన్యంతో కుమ్ముక్కై ప్రభుత్వ భూమి కబ్జా చేస్తున్న ఏం మాత్రం పట్టించుకోకుండా ప్రభుత్వ భూమిని కాపాడకుండా వెంచర్ యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని,ప్రభుత్వ భూమిలో నుండి రోడ్డు నిర్మాణానికి సహకరించిన అధికారులపై శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ప్రస్తుతం కబ్జాకు గురైన భూమి విలువ మార్కెట్ రేటు ఒక ఎకరం రూ.4 కోట్ల వరకు ఉంటుందని విలువైన భూమిని కాపాడడంలో విఫలమైన స్థానిక అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.లేని యెడల మంచాల మండల తహసీల్దార్ కార్యాలయం దగ్గర న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని అన్నారు.

# గండమళ్ళ శంకరయ్య గారి ఆశయ సాధన కోసం కృషి చేయాలి






**దౌర్జన్యాలకు ,దోపిడీలకు, అవినీతికి వ్యతిరేకంగా పోరాడేది ఒక్క ఎర్రజెండా మాత్రమే**

**నల్లగొండ ,నవంబర్ 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దోపిడీలకు దౌర్జన్యాలకు అవినీతికి వ్యతిరేకంగా పోరాడేది ఎర్రజెండా మాత్రమే గండమండ శంకరయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు తిప్పర్తి మండలం ఎర్రగడ్డలగూడెం గ్రామంలో సోమవారం సిపిఎం సీనియర్ నాయకులు గండమల్ల శంకరయ్య గారి సంతాప సభ నిర్వహించారు ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ పజ్జురు ఎర్రగడ్డ గూడెం వెంకటాద్రిపాలెం ఈ ప్రాంతంలో సిపిఎం పార్టీ విస్తరణలో ముఖ్య పాత్ర పోషించిన శంకరయ్య మన మధ్య లేకపోవడం బాధాకరమని ఆనాడు దొరలకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి వ్యవసాయ కార్మికులు రైతులు కూలి రేట్ల కోసం అనునిత్యం పోరాడిన వ్యక్తి శంకరయ్యగారని అన్నారు శంకరయ్య కుల మతాలకు వ్యతిరేకంగా అందరు సమానం అనే ఆశయ సాధన కోసం పోరాడారు ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం మతాలకు కులాలకు చిచ్చు పెడుతూ ప్రజల్లో అశాంతిని కలిగిస్తూ కాలయాపన చేస్తుందని ప్రజా సమస్యలు పక్కదో పెట్టి మతాల మధ్య చిచ్చు పెట్టి ధరలు నిత్యవసర ధరలు పెంచుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోగా కొత్త చట్టాలను తీసుకొస్తూ రైతులను వ్యవసాయ కార్మికులను నడ్డి విడిచి ప్రయత్నం చేస్తుందని దీనికి వ్యతిరేకంగా ప్రజలందరూ పోరాటాలకు సిద్ధం కావాలని శంకరయ్య గారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు నంద్యాల నరసింహారెడ్డి మాట్లాడుతూ శంకరయ్య గారు కూలిరేట్ల పోరాటంలో ముందుండి పోరాడి కూలి రేట్లను వ్యవసాయ కార్మికులకు వస్తున్న సమస్యలపై భూస్వాముల మీద పెత్తందారుల మీద పోరాడి హక్కులు సాధించడంలో ముందుండి కార్మికులను పోరాటం వైపు నడిపారని ఈ ప్రాంత ప్రజల కోసం ఉండేవారికి ఇల్లు తున్నే వారికి భూమి కావాలని భూ పోరాటాలు నిర్వహించి భూమిలేని రైతులకు భూమి పంచి ఇల్లు లేని ప్రజలకు ఇల్లు కావాలని పోరాటంలో ముఖ్యపాత్ర శంకరయ్య గారు పోషించారని వారు మన మధ్య లేకపోవడం బాధాకరమని ఆయనను ఆదర్శంగా తీసుకొని రానున్న పోరాటాలకు శంకరయ్య ని స్ఫూర్తి తీసుకొని పోరాడాలని పిలుపునిచ్చారు అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ శంకరయ్య గారు ఏదైతే ఆశించిందో కూడు గుడ్డ ఉపాధి కోసం కూలి రేట్ల కోసం పోరాటం జరిగిందో ఆ పోరాటాలకు ఇప్పుడున్న యువత ముందుకు వచ్చి గ్రామంలో ఉన్న మూఢనమ్మకాలపై విద్యార్థి యువజన సమస్యలపై వారు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలకు రావాలని ఈ పోరాటానికి శంకరయ్య గారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు పేదల కోసం కార్మికుల కోసం రైతుల కోసం పోరాడేది ఎర్రజెండ్ అని ప్రజా సమస్యలపై పెరుగుతున్న ధరలు తగ్గించాలని పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజా పోరాటాలు నిర్వహించేది ఒక సిపిఎం పార్టీని అని ఆ పార్టీకి ప్రజలందరూ అండదండగా ఉండాలని నాయకులు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తిప్పర్తి మాజీ జెడ్పిటిసి మోడీ సుధాకర్ రెడ్డి జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున సయ్యద్ హాశం జిల్లా కమిటీ సభ్యులు నన్నూరు వెంకటరమణారెడ్డి ఎండి సలీం పుచ్చకాయల నర్సిరెడ్డి దణ్ణంపల్లి సత్తయ్య ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాంపల్లి చంద్రమౌళి కుమ్మరి శంకర్ సిపిఎం మండల కార్యదర్శి మన్నె బిక్షం భీమగాని గణేష్ దొంగరి వెంకన్న కుటుంబ సభ్యులు గండమళ్ళ రాములు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల రహిత భారత్ ను నిర్మిద్దాం సిడిపిఓ :టి నిర్మల

## "ఆడపిల్లను రక్షిద్దాం, ఆడపిల్లను చదివిద్దాం"






**నల్లగొండ, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బాల్య వివాహాల నిర్మూలన అవగాహన కార్యక్రమాన్ని మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ICDS ప్రాజెక్టు -నల్గొండ వారు తిప్పర్తి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు లిచైల్డ్ డెవలప్మెంట్ అండ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ టి నిర్మల ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ .. బాల్య వివాహాల నిర్మూలన చట్టం 2006 వ సంవత్సరంలో ఏర్పాటు చేశారని 18 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే బాలికలకు వివాహం చేయాలని బాల్య వివాహాలు ఎవరైనా చేసినట్లయితే తమకు సమాచారము తెలియచేయాలని తెలిపారు అదే విధంగా బాలికల విక్రయాల నిర్మూలన కొరకు కూడా 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు ఎవరైనా ప్రలోభాలకు గురి చేస్తే గురి కావద్దని ఎవరైనా వేధింపులకు పాల్పడితే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు . ప్రిన్సిపాల్ ఏ అపర్ణ మాట్లాడుతూ... స్నేహితుల ప్రవర్తనలో ఏవైనా మార్పులు గమనించినట్లయితే వెంటనే సమాచారం ఇవ్వాలని లేదా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్సులో వేయాలని ఎవరికీ చెప్పలేని విషయాలు1098 సమాచారం ఇవ్వాలని ,విద్యార్థులు సెల్ ఫోన్లు వాడటం మంచిది కాదని ,అపరిచిత వ్యక్తులతో చాటింగ్ లు చేయకూడదని, విద్యార్థులు కేవలం చదువుపైనే శ్రద్ధ చూపాలనీ ,బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని ఎవరు కూడా బాల కార్మికులు కాకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మల్లీశ్వరి ,ఆశ్రిత ఎన్జీవో శోభారాణి, మహిళా ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్ విద్యార్థులనులు పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ ఆధ్వర్యంలో "మీ ప్రశ్న మా సమాధానం" కార్యక్రమం




**నల్లగొండ, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రేపు నల్లగొండ ఎస్.బి.ఆర్ గార్డెన్‌లో రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొననున్న మూడవ సమావేశం జరగనుంది. "మీ ప్రశ్న మా సమాధానం" పేరుతో తెలంగాణ సామాజిక ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో ఈ సమావేశం జరుగుతోంది. బీసీ మేధావులు, ప్రజా సంఘాల ప్రతినిధులు కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్లగొండ ఇన్చార్జ్ వట్టే జానయ్య యాదవ్, అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి మహబూబ్నగర్ ఇన్చార్జ్ సూర్యరావు పర్యవేక్షించారు. తీన్మార్ మల్లన్న మధ్యాహ్నం 2 గంటలకు ప్రధాన అతిథిగా పాల్గొని ప్రజలతో నేరుగా సంభాషించి, వారి ప్రశ్నలకు ప్రత్యక్షంగా సమాధానమిస్తారని. అనంతరం ఎంజేయూ విద్యార్థులతో "టాక్ విత్ మల్లన్న" పేరుతో ప్రత్యేక కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ ఏర్పాట్లలో జరిపోతుల రమేష్ గౌడ్, వంటేపాక యాదగిరి, వల్లభాయ్ శివ, మేడపైన సాయికుమార్ తదితరులు కీలక పాత్ర పోషించారు. ఉమ్మడి జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.

# రేపటి నుంచి మైసిగండి బ్రహ్మోత్సవాలు

### ఏర్పాట్లు చేసిన ఆలయ నిర్వాహకులు భారీగా తరలిరానున్న భక్తులు






**కడ్తాల్, నవంబర్ 03 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :**
రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన మైసిగండి మైసమ్మ తల్లి జాతర మహోత్సవాలు ఈ నెల 5 తేదీ నుంచి 10 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో స్నేహలత తెలిపారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలోని మైసిగండి మైసమ్మ తల్లి జాతర మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను చేసినట్లు ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్ పర్సన్ ఆర్.లక్ష్మీ శిరోళీ పంతు నాయక్, ఈవో స్నేహలత పేర్కొన్నారు. జాతర మహోత్సవానికి విచ్చేసి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలను ఘనంగా జరుపుటకు ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు.

**కార్యక్రమాల వివరాలు ఇలా..**
బుధవారం కార్తీక పౌర్ణమి అమ్మవారికి క్షీరాభిషేకం అమ్మ హారతి విశేషాలు అలంకరణలతో ప్రారంభమై, గురువారం సహస్ర చండీయాగం, చిన్నతేరు, శుక్రవారం సహస్ర చండీయాగం, పెద్దతేరు, శనివారం సహస్ర చండీయాగం పూర్ణహుతి, ఆదివారం అమ్మవారికి బోనాలు సమర్పించడం, బండ్లు తిప్పుట, సోమవారం అమ్మవారి కూరగాయలలో ప్రత్యేక అలంకరణ వివిధ ప్రత్యేక పూజకార్యక్రమంతో ముగుస్తాయని జాతర మహోత్సవంలో భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

# హరీష్ రావును పరామర్శించిన రవీందర్ యాదవ్



**హైదరాబాద్, నవంబర్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తండ్రి తన్నీరు సత్యనారాయణ మృతిపై మాజీ మంత్రి హరీష్ రావును శేరిలింగంపల్లి యువనేత, భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ పరామర్శించారు.
కోకాపేట్‌లోని క్రిన్స్ విల్లాలో ఆయన నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. తన్నీరు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. హరీష్ రావు సోదరుడు మహేష్‌ను కూడా పరామర్శించారు.

# ప్రభుత్వ స్వీపర్ల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి: మోష



**వనపర్తి,నవంబర్ 03( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రభుత్వ స్వీపర్ల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఏఐటియూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోష డిమాండ్ చేశారు. వనపర్తి కలెక్టర్ ఆఫీస్ వద్ద వేతనాలను వెంటనే చెల్లించాలని ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ఎనిమిది నెలల జీతాలను చెల్లించకపోవడం దారుణం అన్నారు. వేతనాల చెల్లింపులో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలన్నారు. స్వీపర్లకు కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. స్వీపర్లను పార్ట్ టైం ఉద్యోగు9లుగా చెబుతూ రోజంతా పనిచేయించుకుంటున్నారని పార్ట్ టైం నిబంధన తొలగించి పూర్తి ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. చనిపోయిన స్వీపర్ల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని 60 సంవత్సరాలు పైబడిన వారికి రూ. 15 లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలన్నారు. ప్రతి కార్మికుడికి గుర్తింపు కార్డు ఇవ్వాలని ఈపీఎఫ్ ఈఎస్ఐ గ్రాటివిటీ సౌకర్యం కల్పించాలన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, ఉపాధ్యక్షుడు శ్రీరామ్కోశాధికారిరి భాస్కర్, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ స్వీపర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రషీద్, అధ్యక్షులు గోపాల్ గౌడ్, కోశాధికారి ఖయూం, రమేష్ మన్నెమ్మ శోభ రాణి మాలిక్ శాంతన్న వెంకటయ్య వాహబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల కొరతపై వినతిపత్రం

### వెల్దండ మండలంలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మార్వో, ఎంఈఓలకు వినతి




**వెల్దండ, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండలంలోని చెదురుపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఒకటి నుండి ఏడవ తరగతి వరకు 28 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో కేవలం ఇద్దరు ఉపాధ్యాయులే పనిచేస్తున్నారు. వారిలో ఒకరు హెడ్‌మాస్టర్ కాగా, మరొకరు టీచర్ మాత్రమే హెడ్‌మాస్టర్ సమావేశాలకు వెళ్లినప్పుడు ఒక్క టీచర్‌తో అన్ని తరగతులకు బోధన కొనసాగించడం కష్టంగా మారిందని, సిలబస్ పూర్తికావడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. సమస్యను పరిష్కరించేందుకు అదనంగా ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ సోమవారం ఎంఈఓ, ఎమ్మార్వోలకు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోలే అశోక్, గజ్జ శ్రీరాములు, మెరుగు పర్వతాలు, మద్రాసు శివ, పాల లక్ష్మణ్, కొమ్మగోని శివ తదితరులు పాల్గొన్నారు.

# గల్లీ నుంచి ఢిల్లీ వరకు 765 కేవీ బీదం


- మహేశ్వరం బాధిత రైతులు
-కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ ను కలిసిన కడ్తాల్ రైతులు
-రైతులకు న్యాయం చేయాలని మంత్రిని కోరిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మరియు కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్



**కడ్తాల్, నవంబర్ 03 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచన మేరకు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మరియు కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన 765KV బీదర్ – మహేశ్వరం పవర్ గ్రిడ్ బాధిత రైతులు తమకు న్యాయం చేయాలని శ్రమశక్తి భవన్, న్యూఢిల్లీలో భారతదేశ విద్యుత్ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు 765KV బీదర్ – మహేశ్వరం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న హై టెన్షన్ విద్యుత్ వలయాల వలన రైతులకు జరుగుతున్న నష్టాన్ని,అన్యాయాన్ని గురించి కేంద్రమంత్రికి వివరించినట్లు తెలిపారు. 765KV బీదర్ – మహేశ్వరం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ విద్యుత్ లైన్ ఏర్పాటు యొక్క వివరాలను రైతుల ద్వారా సేకరించిన కేంద్ర మంత్రి సంబంధిత పవర్ గ్రిడ్ కార్పొరేషన్ అధికారులతో సమీక్షించి రైతులకు న్యాయం జరిగేటట్లు చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి,పిప్పల వెంకటేష్,కడారి రామకృష్ణ,గూడూరు పెంటారెడ్డి, గూద పర్వతాలు, జెల్ల శివరామకృష్ణ, క్యామ సత్యం తదితరులు పాల్గొన్నారు.

# మారేడు గ్రామ రోడ్డు మరమ్మతులకు ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆదేశం

### తుఫాన్ ప్రభావిత ప్రాంతంలో యుద్ధప్రాతిపదికన పనులు



**అమరాబాద్, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పదరా మండలంలోని మారేడు గ్రామంలో మొంథా తుఫాన్ కారణంగా రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పరిస్థితిని గమనించిన నల్లమల్ల ముద్దుబిడ్డ, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు రోడ్డు మరమ్మతు పనులు యుద్ధప్రాతిపదికన ప్రారంభమయ్యాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి రోడ్డు పనులను పూర్తి చేశారు. గ్రామ ప్రజలు ఈ చర్యపై హర్షం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**-వెల్జాల్ బాలికల పాఠశాలలో నషా ముక్త్ భారత్ కార్యక్రమం**
**- ఐసిడిఎస్ సూపర్వైజర్ తిరుమల**



**తలకొండపల్లి, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నషా ముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌లోని వెల్జాల్ సెక్టార్ సూపర్వైజర్ తిరుమల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సూపర్వైజర్ తిరుమల మాట్లాడుతూ, "విద్యార్థినిలు మత్తు పదార్థాలకు బానిస కాకుండా, ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలి. మత్తు వల్ల జీవితాలు అంధకారంలోకి వెళ్లిపోతాయి" అని హెచ్చరించారు. మత్తు పదార్థాల ప్రభావం, వాటి వల్ల కలిగే నష్టాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శోభారాణి, బాలకృష్ణ, వెంకటరమణారెడ్డి, వసుంధర, పుణ్యవతి, శ్రీదేవి, ఖాజా బేగం, అలాగే అంగన్వాడీ టీచర్లు వసంత లక్ష్మి, భూషణమ్మ, నస్రీన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# డాటా క్యాప్చరింగ్ ఫార్మేట్ పై శిక్షణ.



**ఎలిగేడు, నవంబర్ 3( నీలగిరి ఎక్స్ ప్రెస్)** జడ్.పి.హెచ్.ఎస్ ఎలి గెడు పాఠశాలలో మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు 2025 – 26 విద్యా సంవత్సరంనకు సంబంధించిన డీసీఎఫ్ డాటా క్యాప్చరింగ్ ఫార్మాట్ ఏ విధంగా ఫిల్ అప్ చేయాలి అనే అంశంపై శిక్షణ ఇవ్వడానికి మండల విద్యాధికారి ఏ నరేంద్ర చారి సమావేశం ఏర్పాటు చేశారు వారు మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న మౌలిక వసతులు మరియు ఉపాధ్యాయ విద్యార్థుల వివరాలు ఖచ్చితమైన సమాచారాన్ని ఇవ్వాలని కోరినారు స్ట్రాంగ్ టీచర్ పులి వెంకటేశ్వర్ రెడ్డి టెక్నికల్ అసిస్టెంట్ శిరీష డీసీఎఫ్ గురించి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా వివరించారు ఇందులో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు దేవేందర్ రావు,సిఆర్పి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# కురుమిద్దకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలి


**రంగారెడ్డి కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన గ్రామస్తులు**



**రంగారెడ్డి, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుమిద్ద గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ గ్రామస్తులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో 2500 పైగా ఓటర్లలో 700 మందికి పైగా ఎస్సీ ఓటర్లు ఉన్నా, ఇప్పటివరకు ఒక్కసారి కూడా సర్పంచ్ పదవి ఎస్సీ వర్గానికి రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.హైదరాబాద్‌కు సమీపంలో ఉండి, ఫ్యూచర్ సిటీ పరిధిలోకి వస్తున్న ఈ గ్రామంలో దళితులు కటిక పేదరికంలో జీవిస్తున్నారని, వారిని రాజకీయంగా ప్రాతినిధ్యం కల్పించకపోవడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ కల్పించి, దళితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మడ్డి సురేష్, శివ కుమార్, హరి బాబు, గోరటి కుమార్, జోసెఫ్ రవి, బక్షపతి, సంజీవ్, నర్సింహా, జెగన్ కుమార్, రాహుల్, గణేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

**మెట్రోలో ప్రయాణం చేసిన ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్....**

**గాందీ బవన్, హైదరాబాద్:-**
**నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో ఉండగా గాంధీభవన్ లో పార్టీ సమావేశం ఉండడంతో ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా సమయాభావాన్ని దృష్టిలో ఉంచుకుని మెట్రో రైలులో ప్రయాణం చేసి, పార్టీ సమావేశానికి హాజరైన ప్రభుత్వవిప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్...

# మక్తమాధారం - నేదునూరు రోడ్డుకు నెరవేరుతున్న దశాబ్దాల కళ

**- రూ. కోటి 20లక్షలతో బీటీ రోడ్డు ఏర్పాటు**
**-సంతోషం వ్యక్తం చేస్తున్న స్థానికులు**



**కడ్తాల్, నవంబర్ 03 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** దశాబ్దాల కాలంగా మక్తమాధారం – నేదునూరు రోడ్డును అభివృద్ధి చేయాలని స్థానికుల నుంచి డిమాండ్ ఉన్న అ కళ నెరవేరలేదు. గత ప్రభుత్వం ఈ రోడ్డుకు భూమిపూజ చేసిన పనులు ప్రారంభించలేదు. స్థానిక మాజీ సర్పంచ్ యాట నర్సింహా, మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు అర్కోటం బాల్ రాజ్ చొరవతీసుకుని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి ఈ రోడ్డు విషయాన్ని తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే నాలుగు నెలల క్రితం బీటీ రోడ్డు ఏర్పాటుకు పనులు ప్రారంభించారు. కంకర వేసి రోడ్డు పనులు చేపట్టిన గుత్తేదారు ప్రభుత్వం 1. 2కిలోమీటర్ వరకు రూ. కోటి 20లక్షలు మాత్రమే నిధులు మంజూరు చేసింది. అంతవరకు మాత్రమే బీటీ పనులు కోనసాగుతున్నాయి. మిగిలిన 1కిలోమీటర్ బీటీ పనులు త్వరగా ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు. దీంతో దశాబ్దాల కాలంగా రోడ్డు పనులు ఏ ప్రభుత్వాలు చేపట్టకపోవడంతో.. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ మక్తమాధారం – నేదునూరు రోడ్డు పనులు ప్రారంభించడంతో ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### మిగిలిన కిలోమీటర్ రోడ్డు బీటిగా ఏర్పాటుకు కృషి చేస్తాం

**ఏ. బాల్ రాజ్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు**



మక్తమాధారం – నేదునూరు రోడ్డు విషయాన్నీ ఇప్పటికే ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్ళాం. మిగిలిన కిలోమీటర్ రోడ్డును కూడా బీటిగా మార్చాలని కోరాం. గత ప్రభుత్వం 1. 2కిలోమీటర్ మాత్రమే ఈ రోడ్డుకు ప్రతిపాదన పంపింది. అందువల్ల వాళ్ళు పంపిన ప్రకారమే ఈ రోడ్డుకి నిధులు మంజూరయ్యాయి.

### ఎమ్మెల్యే సహకారంతో రోడ్డు పనులు పూర్తి చేస్తాం


**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా**



మిగిలిన కిలోమీటర్ రోడ్డు విషయాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అధికారులకు వివరించాం. త్వరలోనే మిగిలిన రోడ్డు పనులు ప్రారంభించేందుకు కృషి చేస్తా, దశాబ్దాల కాలంగా పెండింగ్ లో ఈ రోడ్డు పనులు ప్రారంభం కావడం సంతోషంగా ఉంది.

# దుండిగల్ మున్సిపాలిటీలో అక్రమాల హవా










**చైన్ మెన్ ల దుర్వినియోగంపై స్థానికుల ఆగ్రహం**
**- కమిషనర్ స్పందించాలంటూ డిమాండ్**

**కుత్బుల్లాపూర్, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు పెరిగిపోతున్నాయని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ శాఖకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న కొందరు చైన్ మెన్ లు ప్రజా ప్రతినిధులకు తొత్తులుగా మారి, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణదారుల వద్ద నుంచి లబ్ధి పొందుతూ, నిబంధనలను పక్కన పెట్టి నిర్మాణాలకు మద్దతు ఇస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు.చైన్ మెన్ లు ప్రభుత్వానికి భరోసా కాకుండా, అక్రమాలకు అడ్డాగా మారుతున్నారని, వీరి దుర్వినియోగాన్ని కమిషనర్ సీరియస్‌గా తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఎప్పటికప్పుడు పనితీరును సమీక్షించి, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీపై సిపిఐ ధర్నా

**-ప్రజా ఆరోగ్యాన్ని వ్యాపారంగా మార్చొద్దు**
**- ప్రభుత్వ వైద్యం బలోపేతం చేయాలి**



**నాగర్ కర్నూల్, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీని అరికట్టాలని డీఎంహెచ్వో కార్యాలయం ఎదుట భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం. బాలనరసింహ, జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ పాల్గొని ప్రభుత్వ వైద్య వ్యవస్థ లోపాలను ఎత్తిచూపారు జిల్లాలో కురుస్తున్న అకాల వర్షాల కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురై ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తే, మందులు లేక, టెస్టులు - స్కానింగ్‌ల కోసం ప్రైవేట్ ల్యాబ్‌లకు పంపించడం వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్పెషలిస్ట్ డాక్టర్లు, అవసరమైన వసతులు లేక ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల వైపు మొగ్గుతున్నారని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులు "సూపర్ స్పెషాలిటీ" పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తూ, ప్రజా ఆరోగ్యాన్ని వ్యాపారంగా మార్చుతున్నాయని ఆరోపించారు. కొన్ని ఆసుపత్రుల్లో ఎంబిబిఎస్ అర్హతలేని వ్యక్తులు వైద్యులుగా వ్యవహరిస్తుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా టెస్టులు, స్కానింగ్‌ల పేరిట భారీగా వసూలు చేస్తున్న ఆసుపత్రులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏవోకు సమర్పించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్, తన్నీరు నరసింహ, విజయుడు, యేసయ్య, కృష్ణాజి, బోల్లెద్దుల శ్రీనివాస్, రవీందర్, తుమ్మల శివుడు, బండి లక్ష్మీపతి, శివశంకర్, మల్లయ్య, కిరణ్ కుమార్, దేశమోని అంజి, ప్రేమ్ కుమార్, గోపాల్, కురుమయ్య, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాగలింగేశ్వర ఆలయంలో రేపు సామూహిక సత్యనారాయణ వ్రతం



**ఎలిగేడు, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మండలంలోని రాములపల్లె -రాకలదేవ్‌పల్లి గ్రామాల్లోని శ్రీశ్రీశ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయంలో రేపు కార్తీక మాసం సందర్భంగా సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. వ్రతంలో పాల్గొనదలచిన భక్తులు కలశం చెంబు, జాకెట్ పీసులు రెండు, కలశం మీద కొబ్బరికాయ ఒకటి, పొట్టు తీసిన కొబ్బరికాయలు ఐదు, మంగళహారతితో పూజలో పాల్గొనాలని సూచించారు. వ్రత అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించనున్నారు. వివరాలకు 9949841929 నంబర్‌లో సంప్రదించవలసిందిగా లేదా ఆలయ ప్రధాన అర్చకులను కలవాలని కమిటీ కోరింది.

# వర్షాలతో ప్రమాదకర స్థితికి రోడ్డు

**చిగురుమామిడి -కరీంనగర్ మార్గంలో**
**గుంతలతో ప్రయాణదారులకు ఇబ్బందులు**



**హుస్నాబాద్, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** చిగురుమామిడి మండలంలో భారీ వర్షాల కారణంగా చిగురుమామిడి నుండి కరీంనగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారింది. రోడ్డు పక్కకు కయ్య కొట్టడంతో గుంతలు ఏర్పడి, రాత్రివేళ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటివరకు ప్రమాదాలు జరగకపోయినా, భవిష్యత్తులో ప్రమాదాలకు అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి, గుంతలను మట్టి పోసి కూర్చి వేయాలని బీజేపీ నేత దొంత కర్ణాకర్ డిమాండ్ చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**-క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని**
**కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశం**



**కరీంనగర్, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 369 మంది అర్జీదారులు దరఖాస్తులు సమర్పించారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, అశ్విని తానాజీ వాకడే, నగరపాలిక కమిషనర్ ప్రపుల్ దేశాయ్, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు, ఇళ్లు, చనిపోయిన జంతువుల వివరాలను ఎస్డీఆర్ఎఫ్ కింద నమోదు చేయాలని తహసీల్దార్లకు సూచించారు. దెబ్బతిన్న భవనాలు, ట్యాంకులు, రోడ్ల వివరాలను నమోదు చేసి తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, నీటిపారుదల, మున్సిపల్ శాఖలను ఆదేశించారు. ఆరోగ్య కేంద్రాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఎంపీడీవోలకు సూచించారు.

# యువజన ఉత్సవాల పోటీలు 6వ తేదీకి మార్పు

**-జిల్లా క్రీడా యువజన సేవల శాఖ అధికారి హనుమంతరావు ప్రకటన**



**మంచిర్యాల, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా జిల్లాస్థాయి పోటీలు నవంబర్ 6వ తేదీ ఉదయం 9 గంటలకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడా యువజన సేవల శాఖ అధికారి హనుమంతరావు తెలిపారు. 15 -29 ఏళ్ల మధ్య వయస్సు గల అభ్యర్థులు పాల్గొనవచ్చు. జానపద నృత్యం, పాటలు, కథా రచన, వ్యాస రచన, పెయింటింగ్, ఉపన్యాసం, కవిత్వం, ఇన్నోవేషన్ ట్రాక్ వంటి విభాగాల్లో పోటీలు జరుగుతాయి. రాష్ట్ర స్థాయిలో విజేతలు న్యూఢిల్లీలో జరిగే జాతీయ యువజన ఉత్సవాలకు ఎంపిక కాబోతున్నారు. పోటీలకు సంబంధించి నిబంధనలు, కాలపరిమితులు, రచనల పరిమితి, ప్రదర్శనల ప్రమాణాలు తదితర వివరాలను అధికారుల వద్ద పొందవచ్చు. ఆసక్తి గల వారు నస్పూర్‌లోని జిల్లా యువజన, క్రీడల కార్యాలయం (ఎస్ -28)లో స్వయంగా లేదా dysomncl@gmail.com / 9963539234 ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు.

# నిబంధనల ప్రకారం పత్తి కొనుగోలు

**దండేపల్లిలో సి.సి.ఐ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



**మంచిర్యాల, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రైతుల సంక్షేమంలో భాగంగా పత్తి కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని దండేపల్లిలో సి.సి.ఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకుని, 8-12% తేమ శాతం ఉన్న నాణ్యమైన పత్తిని విక్రయించవలసిందిగా సూచించారు. ఆధార్ అనుసంధానిత ఖాతాలోనే చెల్లింపులు జరుగుతాయని, దళారుల పత్తికి కేంద్రాల్లో ప్రవేశం లేదని స్పష్టం చేశారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కూడా జిల్లాలో ప్రారంభమవుతుందని తెలిపారు.

**నేడు ఉచిత చేప పిల్లల పంపిణీ**

లక్షెట్టిపేట మండలం గుల్లకోటలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో నేడు ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించనున్నారని మత్స్యశాఖ అధికారి అవినాష్ తెలిపారు. 2025-26 సంవత్సరానికి గాను జిల్లాలో 223.93 లక్షల చేప పిల్లలు వదలనున్నట్లు పేర్కొన్నారు. 380 చెరువులలో 369 సీజనల్ చెరువులకు 115.65 లక్షలు, 11 పేరినియల్/రిజర్వాయర్లకు 108.28 లక్షల చేప పిల్లలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గానికి 51.58 లక్షల చేప పిల్లలు కేటాయించారని, ప్రజా ప్రతినిధులు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ముగిసిన కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఎన్నికలు



**కరీంనగర్, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ ఆఫీస్ బేరర్ల ఎన్నికలు ఈ రోజు ఉదయం బ్యాంక్ కార్యాలయంలో నిర్వహించబడ్డాయి. అధ్యక్ష పదవికి కర్ర రాజశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్ష పదవికి నామినేషన్లు లేకపోవడంతో, మిగతా 11 మంది సభ్యులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ ప్రకటించారు. నూతన పాలకవర్గ పదవీకాలం ఐదు సంవత్సరాలు ఉంటుందని తెలిపారు.

# గోదావరిలో యువకుడు గల్లంతు

**మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో గాలింపు చర్యలు**



**మంథని, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మంథని పట్టణంలోని మర్రివాడకు చెందిన రవి కంటి సాయి (30) ఈ ఉదయం గోదావరిలో స్నానం కోసం వెళ్లి గల్లంతయ్యాడు. ఈ ఘటనపై రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆందోళన వ్యక్తం చేస్తూ, వెంటనే గాలింపు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమాచారం అందుకున్న వెంటనే మంథని పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, మున్సిపల్, రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని గోదావరిలో గల్లంతైన యువకుడి కోసం శోధిస్తున్నారు. మంత్రి శ్రీధర్ బాబు బాధిత కుటుంబంతో ఫోన్ ద్వారా మాట్లాడి ధైర్యం చెప్పారు.

# వర్షాలతో దెబ్బతిన్న నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**-అధికారులకు సిద్దిపేట కలెక్టర్ హైమావతి ఆదేశం**



**సిద్దిపేట, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లాలో వర్షాలతో దెబ్బతిన్న ప్రభుత్వ నిర్మాణాల శాశ్వత పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సోమవారం అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖల పరిధిలో వంతెనలు, కల్వర్టులు, రోడ్లు, పాఠశాలలు, అంగన్వాడీలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్ నిర్మాణాలపై సమగ్ర ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. ధాన్యం తడవకుండా ఉండేందుకు తేమశాతం వచ్చిన తర్వాతే కొనుగోలు కేంద్రాలకు తరలించాలని, రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 154 దరఖాస్తులు స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, డిప్యూటీ కలెక్టర్ భవ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు అపహరణ



**గంగాధర, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గంగాధర మండలం కోట్లనర్సింహులపల్లిలో దొంగలు బీభత్సం సృష్టించారు. ఇంట్లో నిద్రిస్తున్న వృద్ధురాలు వేముజాల సత్తమ్మ తలుపు తీయకపోవడంతో, గుర్తు తెలియని వ్యక్తి డోరు బద్దలుకొట్టి లోపలికి చొరబడ్డాడు. మాస్క్ ధరించిన ఆ దొంగ ఆమె మెడలో ఉన్న సుమారు 2.5 తులాల బంగారు గొలుసును అపహరించాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# స్కాలర్షిప్ రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

-ప్రభుత్వ స్పందించకుంటే ప్రజాభవన్ ముట్టడిస్తామని యుఎస్ఎఫ్ఐ హెచ్చరిక




**కరీంనగర్, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
విద్యాసంస్థల బంద్‌కు మద్దతుగా భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో కరీంనగర్ తెలంగాణ చౌక్ వద్ద ఉరితాళ్లతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి మాట్లాడుతూ, విద్యార్థుల చదువులు నష్టపోకుండా ప్రభుత్వం తక్షణమే విద్యాసంస్థల యజమాన్యాలతో చర్చలు జరిపి, పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 7213 కోట్ల పెండింగ్ ఉన్నప్పటికీ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని, విద్యారంగంపై చిత్తశుద్ధి లేకపోవడం బాధాకరమని విమర్శించారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజాభవన్ ముట్టడిస్తామని, ప్రజాప్రతినిధుల ఇళ్లను కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు.జిల్లా కార్యదర్శి సంద గణేష్ మాట్లాడుతూ, వెనుకబడిన విద్యార్థులు రీయింబర్స్మెంట్ రాకపోవడంతో ఉన్నత విద్యకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఈ నిరసన కార్యక్రమంలో బుసమని, అల్లపు అభిలాష్, భూష, మనితేజ, హిమంత్, రాకేష్, ఉమామహేశ్వర్, శన్విత్, సూరజ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# పడాల రాహుల్‌కు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచార బాధ్యతలు

యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి ఖాలీద్ ఉత్తర్వులు జారీ



**కరీంనగర్, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి సయ్యద్ ఖాలీద్ రాష్ట్ర స్థాయి నాయకులకు ప్రచార బాధ్యతలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో కరీంనగర్ జిల్లాకు చెందిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, జిల్లా ఆర్.టి.ఏ మెంబర్ పడాల రాహుల్‌కు ప్రచార బాధ్యతలు అప్పగించారు.ప్రచార కార్యక్రమాలను సమన్వయంతో సజావుగా నిర్వహించాలని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో సమిష్టిగా పనిచేయాలని కమిటీ సభ్యులకు ఆదేశించారు.

# మహిళా క్రికెట్ జట్టుకు అభినందనలు తెలిపిన అల్ఫోర్స్ విద్యార్థులు

ప్రపంచ కప్ విజయం సందర్భంగా కొత్తపల్లిలో వేడుకలు




**కరీంనగర్, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహిళా క్రికెట్ చరిత్రలో చారిత్రాత్మక విజయాన్ని అందించిన భారత జట్టుకు అభినందనలు తెలుపుతూ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, హర్మన్ ప్రీత్ కౌర్ సారథ్యంలో జట్టు సమిష్టిగా రాణించి టైటిల్ గెలుచుకోవడం దేశానికే గర్వకారణమని పేర్కొన్నారు.దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శనతో విశ్వ విజేతగా నిలిచిన భారత మహిళా జట్టుకు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయని తెలిపారు. కోచ్ అమోల్ ముజుందార్ మార్గదర్శకంలో జట్టు పలు రికార్డులు తిరగరాసిందని ప్రశంసించారు.ఈ సందర్భంగా విద్యార్థులు "జయహో భారత్" నినాదాలతో ప్రాంగణాన్ని హోరెత్తించారు. స్వీట్లను పంచి ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

-నగునూరు వద్ద లారీ ఢీకొనడంతో విషాదం



**కరీంనగర్, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నగునూరు గ్రామానికి చెందిన తాటికొండ కొమురయ్య (55) భార్య నరసవ్వతో కలిసి టీవీఎస్ ఎక్సెల్ పై కరీంనగర్ నుండి గ్రామానికి వెళ్తుండగా, చొప్పదండి వైపు నుండి వచ్చిన లారీ (టీఎస్ 02 యూఏ 8496) ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలయ్యారు. ఆసుపత్రికి తరలించిన కొమురయ్య చికిత్స పొందుతూ మృతిచెందారు.బంధువు తాటికొండ మల్లేష్ ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ చింతల రాజుపై కేసు నమోదు చేసి, లారీని సీజ్ చేసి వెహికల్ ఇన్స్పెక్టర్‌కు పంపినట్లు కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేపీ ధర్నా

-కమాన్‌పూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతి
-ఎంపీడీవోకు వినతిపత్రం



**కమాన్‌పూర్, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. నల్ల బ్యాడ్జిలు ధరించి బస్టాండ్ వద్ద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం రహదారిపై బైటాయించి నినాదాలు చేశారు.ర్యాలీగా మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి చేరుకుని ఎంపీడీవో ప్రియాంకకు ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందజేశారు. కమాన్‌పూర్‌లో సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, రానున్న రోజుల్లో పోరాటాన్ని ఉధృతం చేస్తామని బీజేపీ నేతలు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మచ్చగిరి రాము, కొయ్యడ సతీష్ యాదవ్, మట్ట శంకర్, జంగపల్లి అజయ్, ఇరుగురాల పోచం, మల్లారపు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ఆలస్యం

- వరద నీటిలో రైతుల కష్టం
-హుస్నాబాద్‌లో సిపిఐ నేత గడిపె మల్లేశ్ ఆవేదన
- నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్



**హుస్నాబాద్, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ధాన్యం కొనుగోలు కేంద్రాలు సకాలంలో ప్రారంభించకపోవడంతో వర్షాల కారణంగా రైతుల పంటలు వరద నీటిలో మునిగిపోయాయని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతులు, ప్రజలు తీవ్ర నష్టాన్ని చవిచూశారని మండిపడ్డారు. పంట నష్టానికి ఎకరాకు ?50 వేల పరిహారం, వరదల్లో మృతిచెందిన కుటుంబాలకు ?25 లక్షల నష్టపరిహారం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. హుస్నాబాద్ పట్టణంలో నేషనల్ హైవే నిర్మాణంలో నాణ్యత లోపాలతో డ్రైనేజీ సరిగా లేకపోవడంతో వందలాది ఇండ్లలోకి వరద నీరు చేరిందని ఆరోపించారు. ధాన్యం తడవకుండా ఉంచేందుకు రైతులకు ఉచితంగా తాటి పత్రిలు ఇవ్వాలని, పంటలపై సమగ్ర సర్వే నిర్వహించాలని, వర్తక వాణిజ్య వ్యాపారులకు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరద బాధితులకు న్యాయం జరిగే వరకు సిపిఐ ప్రజల పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ, రైతు సంఘం, మహిళా సమాఖ్య నాయకులు, బాధిత రైతులు పాల్గొన్నారు.

# సిపిఐ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

వందేళ్ల ఉద్యమ చరిత్రను ప్రజలకు వివరించాలి: చాడ వెంకటరెడ్డి




**కరీంనగర్, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భారత కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26నాటికి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా, ఊరూరా వాడవాడన ఎర్రజెండాలు ఎగురవేస్తూ పార్టీ చరిత్రను ప్రజలకు వివరించాలని మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్ బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ప్రజాధనాన్ని ధారా దత్తం చేస్తోందని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు వాయిదాల వల్ల ప్రజల్లో గందరగోళం నెలకొన్నదని, ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని కోరారు.జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ, డిసెంబర్‌లో జిల్లావ్యాప్తంగా జాతాలు నిర్వహించి పార్టీ ప్రజల పక్షాన నిలిచే శక్తిగా ఉందని తెలియజేస్తామని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# మైక్రో బ్రూవరీస్ విధానాన్ని రద్దు చేయాలి

-రామగుండంలో బీజేపీ వినతిపత్రం
- యువత మత్తుకు బానిసలవుతున్నారని ఆందోళన



**రామగుండం, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణలో మైక్రో బ్రూవరీస్ విధానాన్ని రద్దు చేయాలని బీజేపీ నాయకులు రామగుండం ఎక్సైజ్ స్టేషన్ సీఐ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. బీర్ల తయారీకి కార్పొరేషన్లలో అనుమతులు ఇవ్వడం యువతను మత్తుకు బానిసలుగా చేస్తోందని బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ మాదరబోయిన రాకేష్ విమర్శించారు. గతంలో జిహెచ్ఎంసి పరిధిలో పరిమితమైన విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడం దురదృష్టకరమని, సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్ రద్దు చేయకపోతే యువతతో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్, అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్ కుమార్, మచ్చ విశ్వాస్, ఆకాష్ గౌడ్, కాంపెల్లి రఘు, గడ్డం శివ, ఉప్పుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**జూలపల్లి నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జూలపల్లి మండలంలోని పెద్దాపూర్, తెలుకుంట గ్రామాల్లో సింగిల్ విండో, ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఎమ్మార్వోకు వినతి

**యాచారం నవంబర్ 03( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై వెంటనే ఆమోదం తెలపాలని సీనియర్ అడ్వకేట్ ముక్కాల యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు.42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి కమిటీ పిలుపుమేరకు బిసి ఎస్సి, ఎస్టి జేఏసీ ఆధ్వర్యంలో యాచారం తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వోకి 42 శాతం రిజర్వేషన్ సాధనకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ 42శాతం బీసీ రిజర్వేషన్స్ అమలు స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్స్ సాధన కోసం మరో స్వాతంత్ర పోరాటం లా ఉద్యమించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి




ప్రధానమంత్రి , రాష్ట్రపతిని కలిసి బీసీ రిజర్వేషన్ల సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ ఆకుల బిక్షపతి, దార చెన్నయ్య, గణేష్,బుగ్గరాములు,బిక్షపతి, పాండారి,గోరటి వెంకటేష్, నక్క మహేందర్, ముచ్చర్ల యాదగిరి, శ్రీనివాస్,తెలగమల్ల ప్రవీణ్, పంది జయరాజ్, సైతాన్ బాలరాజ్, జెఏసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత శాఖహారం భవనం పనులు పూర్తి చేయాలి

**- బీఆర్ఎస్ నేత మల్లికార్జున రెడ్డి**



**హుస్నాబాద్, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పట్టణ అభివృద్ధిలో భాగంగా 2.73 కోట్లతో పాత ఎంఆర్ఓ కార్యాలయంలో సమీకృత శాఖహారం, మాంసహారం అమ్మకాల కోసం నిర్మిస్తున్న భవనం పనులు పెండింగ్‌లో ఉండటంపై బీఆర్ఎస్ నియోజకవర్గ ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. 2022 జనవరి 8న అప్పటి మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యే ఓడితల సతీష్ కుమార్ శంకుస్థాపన చేసిన ఈ భవనం పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. వెంటనే పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు మేకల వికాస్ యాదవ్ పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాంక్‌తో కళాశాల అవగాహన ఒప్పందం

**హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు**




**హుస్నాబాద్, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హుస్నాబాద్ కామర్స్ విభాగం మరియు ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ సంయుక్తంగా అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇందులో భాగంగా ఆసక్తిగల విద్యార్థులకు బ్యాంకింగ్ కార్యకలాపాలపై ఇంటర్న్‌షిప్ శిక్షణ ఇవ్వనున్నారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా విద్యార్థులకు బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి తెలిపారు. పేర్లు నమోదు చేసుకోవాలనుకునే విద్యార్థులు కామర్స్ విభాగాధిపతి డాక్టర్ వి. చంద్రమౌళి, లెక్చరర్ రమేష్ వద్ద సంప్రదించవచ్చని సూచించారు. విజిలెన్స్ అవేర్‌నెస్ క్యాంపెయిన్‌లో భాగంగా పోస్టల్ బ్యాంక్ మేనేజర్ కె. మధుమోహన్, రేవతి, పోస్ట్మాస్టర్ అంజయ్య, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రామగిరి గెస్ట్ హౌస్ టెండర్‌పై విజిలెన్స్‌కు ఫిర్యాదు

**ఈఎండి విధానం అన్యాయమని ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్ ఆవేదన**



**కమాన్‌పూర్, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సింగరేణి ఆర్జీ-3 ఏరియాలోని రామగిరి గెస్ట్ హౌస్ టెండర్‌కు 95,370/- ఈఎండి విధించడం అన్యాయమని జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ తెలిపారు. ఇతర ఏరియాల్లో ఈఎండి లేకుండా టెండర్లు పిలుస్తున్నప్పటికీ, ఆర్జీ-3లో మాత్రమే ఈ విధానం అమలవుతోందని విమర్శించారు. ఈ టెండర్‌లో 152 మంది పాల్గొన్నారని, డ్రా జరిగిన రెండు నెలలు గడుస్తున్నా ఈఎండి తిరిగి చెల్లించకపోవడం సింగరేణి నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. 1.50 కోట్ల ఈఎండి మూడు నెలలుగా సంస్థ వద్ద ఉండటం దారుణమని, టెండర్‌ను రద్దు చేసి ఈఎండి లేకుండా మళ్లీ పిలవాలని డిమాండ్ చేశారు.

# అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ల పట్టివేత

**-కరీంనగర్ రూరల్ పోలీసులు చర్యలు**
**- ఐదుగురిపై కేసు నమోదు**



**కరీంనగర్, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ రూరల్ పరిధిలో అనుమతులు లేకుండా మానేరు వాగు నుంచి ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు. గర్రెపల్లి, సప్తగిరి కాలనీకి చెందిన డ్రైవర్లు, యజమానులపై కేసు నమోదు చేసి కోర్టుకు పంపినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ఐదుగురిని ఎంఆర్ఓ ముందు ప్రవేశపెట్టి బైండోవర్ చేశారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

# ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-నర్సాపూర్‌లో ఎంపీడీవో భాస్కర్ రావు సూచనలు**



ఎలిగేడు మండల కేంద్రంలో పారిశుద్ధంపై ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శి అంజలి.

**ఎలిగేడు, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నర్సాపూర్ గ్రామంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్ రావు పాల్గొని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. గ్రామాభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొని ఇందిరమ్మ ఇల్లు, డ్రైనేజీ నిర్మాణాలు, ఉపాధి హామీ బర్రెల షెడ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లలిత, జిపిఓ, ఏఎన్ఎం, ఆశా వర్కర్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాధికారం కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీలు కదిలిరావాలి

**-టిఆర్పి రాష్ట్ర యువ నాయకులు బొడ్డుపల్లి చంద్రశేఖర్.**



**నాగార్జునసాగర్:నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పెద్దవూర మండల హెడ్‌క్వార్టర్స్‌లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, గ్రామ స్థాయిలో పార్టీ విస్తరణ, మరియు బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల చైతన్యం, ఐక్యతపై విస్తృతంగా చర్చ జరిగింది. తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర యువ నాయకులు బొడ్డుపల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ'నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని ప్రతి బీసీ, ఎస్సీ, ఎస్టీ కుటుంబం తెలంగాణ రాజ్యాధికార పార్టీ పతాకం కింద ఐక్యంగా రావాలి అని తెలిపారు. పార్టీ సంస్థాగత బలపాటుతోనే మన రాజకీయ స్వావలంబన సాధ్యం అవుతుంది" అని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో పార్టీ నిర్మాణం జరిగేలా కృషి చేయాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీ సమాజాలు రాజకీయంగా శక్తివంతమవ్వాలంటే రాజ్యాధికార పార్టీనే మన దిశ, మన దారిగా మార్చుకోవాలి. ఇది కేవలం రాజకీయ పోరాటం కాదు ం మన హక్కుల కోసం, మన గౌరవం కోసం సాగుతున్న ప్రజా ఉద్యమం" అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పల్లెబోయిన నాగరాజు యాదవ్,నర్ల రామదాసు,పల్లవి నాగరాజు యాదవ్,దోరపల్లి పున్నయ్య, కాసుల అజయ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలి



**కరీంనగర్, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి, చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు. 122.22 కోట్ల వ్యయంతో 83 కోట్ల చేప పిల్లలు, 10 కోట్ల రొయ్య పిల్లలను 26,357 నీటి వనరుల్లో పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టిందని మంత్రి తెలిపారు. ఇప్పటికే ఆలస్యం అయినందున నవంబర్ 20 నాటికి పంపిణీ పూర్తి చేయాలని సూచించారు. టీ-మత్స్య యాప్‌లో సరఫరాదారులు, వాహన వివరాలు నమోదు చేయాలని, ప్రతి నీటి వనరులో చేపల విడుదల వివరాలు బోర్డుల ద్వారా తెలియజేయాలని అన్నారు. మత్స్య శాఖతో పాటు నీటి పారుదల, వ్యవసాయ, పంచాయతీ శాఖల అధికారులు పర్యవేక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. రాజకీయాలకతీతంగా ప్రజా ప్రతినిధులను ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించాలని, ప్రతి నియోజకవర్గంలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, మత్స్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలుపై మిల్లర్లతో సమీక్ష

**తడిచిన ధాన్యం తక్షణమే దించుకోవాలి: కలెక్టర్ హైమావతి**



**సిద్దిపేట, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు పై సోమవారం కలెక్టరేట్‌లో మిల్లర్లతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి, అకాల వర్షాల కారణంగా తడిచిన ధాన్యాన్ని హుస్నాబాద్ నుంచి జిల్లాలోని మిల్లులకు పంపినందుకు మిల్లర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి 17 శాతం తేమశాతం ఉన్న ధాన్యాన్ని మాత్రమే మిల్లులకు పంపిస్తున్నామని, ఆలస్యం లేకుండా దించుకోవాలని సూచించారు. హమాలీల సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, మిల్లర్లు వెంటనే బ్యాంకు గ్యారంటీ ఇచ్చి పౌరసరఫరాల శాఖతో అగ్రిమెంట్ చేసుకోవాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ ఈనెల 11లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, సివిల్ సప్లై డిఎం ప్రవీణ్, పౌర సరఫరాల అధికారి తనూజా, డిప్యూటీ కలెక్టర్ భవ్య, మిల్లర్లు పాల్గొన్నారు.

# చేవెళ్ల ప్రమాదం నింపిన విషాదం

**ఒకే ఫ్యామిలీకి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్ల మృతి**
**- తాండూరు గాంధీనగర్‌కు చెందిన ఎల్లయ్య గౌడ్ ముగ్గురు కుమార్తెలుగా గుర్తింపు**



**హైదరాబాద్ నవంబర్ 03 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదం ఓ కుటుంబంలో తీరని శోకాన్ని నింపింది. చేతికొచ్చిన ఆడపిల్లలకు ఘనంగా వివాహం చేసి అత్తాగారింటికి పంపించి వారు సుఖంగా జీవించాలనుకున్న, జీవితంలో ఎంతో ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఆశించిన తల్లిదండ్రులకు అవి అడిఆశలుగానే మారాయి. కలలో కూడా ఊహించని విషాదం సోమవారం ఉదయం టిప్పర్ రూపంలో వచ్చి వారి కుటంబాన్ని తీవ్రంగా కబళించింది. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని గాంధీనగర్ ప్రాంతానికి చెందిన ఎల్లయ్య గౌడ్ అనే వ్యక్తి ముగ్గురు కుమార్తెలు బస్సు ప్రమాదంలో మృతి చెందారు. అక్కాచెల్లెళ్లు తనూష, సాయి ప్రియ, నందిని మృతి చెందినట్లుగా కుటుంబసభ్యులు తెలిపారు.

**- అంతలోనే అంతులేని విషాదం**

హైదరాబాద్ నగరంలోని కోఠి ఉమెన్స్ కాలేజీలో చదువుతున్న ఆ ముగ్గురు అక్కాచెల్లెళ్లు, గత నెల 15వ తేదీన జరిగిన ఓ పెళ్లి వేడుకలో ఆనందంగా గడిపారు. ఈ ప్రమాద విషయాన్ని తెలుసుకున్న తల్లిదండ్రులతో పాటు బంధువులు ఘటనా స్థలికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. ఎల్లయ్య గౌడ్ డ్రైవర్‌గా పని చేస్తూ కష్టపడి తన పిల్లల్ని చదివించారు. ఆయనకు నలుగురు కుమార్తెలు కాగా పెద్ద కుమార్తెకు ఇప్పటికే వివాహం చేశారు. మిగిలిన ముగ్గురు కుమార్తెలు నిన్న(సోమవారం) జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో విగత జీవులుగా మారడంతో ఆ కుటుంబం, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

**- తోటి స్నేహితురాళ్ల ఆవేదన**

కోఠి ఉమెన్స్ కాలేజీలోనే డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్న సాయి ప్రియతో పాటు అదే కళాశాలలో చదువుతున్న ముస్కాన్ అనే యువతి కూడా బస్సు ప్రమాద ఘటనలో ప్రాణాలు కోల్పోయింది. ఇద్దరు స్నేహితులు ఒకే బస్సు ప్రమాదంలో చనిపోవడంతో తోటి మిత్రులు తట్టుకోలేక శోకసంద్రంలో మిగిలిపోయారు. ఇద్దరూ కళాశాలలో చదువుకోవడమే కాకుండా విద్యార్థినులకు ఆత్మరక్షణకు తైక్వాండో యుద్ధ విద్యను నేర్పేవారంటూ తోటి స్నేహితులు చెబుతూ తమ బాధను వ్యక్తం చేశారు. మరోవైపు యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్‌కు చెందిన అఖిల రెడ్డి అనే యువతి కూడా ఈ బస్సు ప్రమాదంలో ప్రాణాలు కొల్పోయారు. ఎంబీఏ చదువుతున్న కుమార్తె మృతితో అఖిల రెడ్డి తల్లి, కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోయి తీవ్రంగా విలపిస్తున్నారు. తమ కుమార్తె ఇక లేదనే విషయం తెలిసి వారి ఆవేదన ఆకాశాన్ని అంటిది.


**అనాథలుగా మారిన ఇద్దరు చిన్నారులు**

చేవెళ్ల బస్సు ప్రమాదం ఇద్దరు చిన్నారులను అనాథలుగా మార్చింది. వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం హాజీపూర్కు చెందిన బందప్ప, ఆయన భార్య లక్ష్మీదంపతులు బస్సు దుర్ఘటనలో ప్రాణాలు విడిచారు. తల్లిందండ్రుల మరణంతో అనాథలుగా మారిన చిన్నారులు గుండెలవిసేలా రోదించారు. తల్లికి ఆస్పత్రిలో చికిత్స చేయించేందుకు హైదరాబాద్ వెళు ్తుండగా చనిపోయారంటూ ఇద్దరు అక్కా చెల్లెళ్లు బోరుమంటున్నారు. ఆ చిన్నారులను చూసి అక్కడున్న వారి కళ్లు చెమర్చాయి. ఈ దుర్ఘటనలో తాండూరుకే చెందిన తాలియా బేగం అనే మహిళ ఆమె పదినెలల కూమార్తె కూడా ఈ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన చిత్రాలు చూసిన వారి మనస్సు చలించిపోతుంది.

# బిజినెస్

## ఒడిదుడుకులను ఎదుర్కొన్న మార్కెట్లు..

### ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు..




దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయం నష్టాల్లో మొదలైన సూచీలు.. పొద్దంతా ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. మార్కెట్ మొదలయ్యాక కొద్దిసేపటికి మార్కెట్లు లాభాల్లోకి దూసుకెళ్లాయి. మళ్లీ మధ్యాహ్నం వరకు నష్టాల్లోకి జారుకున్నాయి. మళ్లి చివరి సెషన్‌లో కోలుకోవడంతో భారీ నష్టాల నుంచి బయటపడ్డాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 83,835.10 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 83,609.54 కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. 84,127 పాయింట్ల గరిష్టానికి చేరుకుంది. చివరకు 39.78 పాయింట్ల లాభంతో 83,978.49 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 41.25 పాయింట్లు పెరిగి 25,763.35 పాయింట్ల వద్ద స్థిరపడింది. మార్కెట్‌లో 2,144 షేర్లు లాభపడగా.. 1,896 షేర్లు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.7 శాతం పెరిగాయి. ఫార్మా, టెలికాం, రియాలిటీ, పీఎస్‌యూ బ్యాంక్ సూచీలు ఒకటి నుంచి రెండుశాతం పెరిగాయి. శ్రీరామ్ ఫైనాన్స్, ఎంఅండ్ఎం, అపోలో హాస్పిటల్స్, ఎస్‌బీఐ, టాటా కన్స్యూమర్ నిఫ్టీలో లాభాలను ఆర్జించాయి. మారుతి సుజుకి, ఐటీసీ, టీసీఎస్, భారత్ ఎలక్ట్రానిక్స్, ఎల్‌అండ్‌టీ నష్టపోయాయి.

## టాటా ట్రస్ట్స్ నుంచి తొలగింపు.. న్యాయపోరాటానికి సిద్ధమైన మెహ్లీ మిస్త్రీ




టాటా గ్రూప్ దాతృత్వ సంస్థ టాటా ట్రస్ట్స్ లో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. దివంగత పారిశ్రామిక వేత్త రతన్ టాటా అత్యంత సన్నిహితుల్లో ఒకరైన మెహ్లీ మిస్త్రీ కి టాటా ట్రస్ట్స్ నుంచి తొలగించిన విషయం తెలిసిందే. టాటా గ్రూప్ నకు చెందిన మూడు కీలక దాతృత్వ ట్రస్ట్‌లకు జీవితకాల ట్రస్టీగా మెహ్లీ మిస్త్రీని పునర్నియమించేందుకు చేసిన ప్రతిపాదనకు ఆమోదం లభించలేదు. టాటా ట్రస్ట్స్ చైర్మన్ నియోల్ టాటా, మరో ఇద్దరు ట్రస్టీలు.. మిస్త్రీ పునర్నియామకాన్ని గట్టిగా వ్యతిరేకించారు. దీంతో మిస్త్రీ న్యాయపోరాటానికి సిద్ధమయ్యారు. ముంబై ఛారిటీ కమిషనర్ వద్ద కేవియట్ దాఖలు చేసినట్లు తెలిసింది. రతన్ టాటా అత్యంత సన్నిహితుల్లో ఒకరైన మెహ్లీ మిస్త్రీ 2022లో టాటా ట్రస్ట్స్‌కు ట్రస్టీగా నియమితులయ్యారు. అయితే, ఆయన మూడేండ్ల పదవీకాలం అక్టోబరు 28తో ముగిసింది. దీంతో ట్రస్టీగా మెహ్లీ మిస్త్రీ మూడేండ్ల పదవీకాలం ముగుస్తుండటంతో ఆయన పునర్నియామకం చేపట్టారు. ఇందుకోసం అనుమతిని కోరుతూ ఇతర ట్రస్టీలకు టాటా ట్రస్ట్స్ సీఈఓ ఇటీవలే ఒక సర్క్యులర్ పంపారు. అయితే, ఈ ప్రతిపాదనను ట్రస్టీలు నోయల్ టాటా, టీవీఎస్ మోటర్ కంపెనీ చైర్మన్ ఎమిరేట్స్ వేణు శ్రీనివాసన్, రక్షణ శాఖ మాజీ కార్యదర్శి విజయ్ సింగ్ వ్యతిరేకించారు. ఇదే సమయంలో సిటిబ్యాంక్ ఇండియా మాజీ సీఈవో ప్రమిత్ ఝవేరి, ముంబైకి చెందిన న్యాయవాది డారియస్ ఖంబాట, పుణెకు చెందిన ఫిలంత్రోఫిస్ట్ జహంగీర్ హెచ్‌సీ జహంగీర్‌లు మిస్త్రీకి మద్దతు పలికారు. అయినప్పటికీ మిస్త్రీ పునర్నియామకానికి ఆమోదం లభించలేదు.

## అనిల్ అంబానీకి షాక్.. ఇల్లు సహా రూ.3 వేల కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ



ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీ కి మరో షాక్ తగిలింది. మనీలాండరింగ్ ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాజాగా చర్యలు చేపట్టింది. ఈ మేరకు అనిల్ అంబానీకి చెందిన రూ.3,084 కోట్ల విలువైన 40కిపైగా ఆస్తులను అటాచ్ చేసింది. అక్టోబర్ 31న ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసినట్లు ఈడీ అధికారులు తెలిపారు. ఈడీ అటాచ్ చేసిన ఆస్తుల్లో ముంబైలోని పాలి హిల్ ప్రాంతంలో గల అనిల్ అంబానీ నివాసం, న్యూఢిల్లీలోని రిలయన్స్ సెంటర్, ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్, ముంబై, పూణె, థానే, హైదరాబాద్, చెన్నైల్లో అనిల్ అంబానీ కంపెనీలకు చెందిన పలు నివాస, వాణిజ్య ఆస్తులు ఉన్నాయి. కాగా, అనిల్ అంబానీకి చెందిన గ్రూప్ కంపెనీలు కోట్ల రూపాయల బ్యాంకు రుణాల మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలపై సీబీఐ, ఈడీ దర్యాప్తు చేస్తున్నాయి.

# స్పోర్ట్స్

## డిసెంబర్‌లోనే ఐపీఎల్ వేలం.. ఈసారి కూడా విదేశాల్లోనేనా..?



ఇండియన్ ప్రీమియర్ లీగ్ పంతొమ్మిదో సీజన్ వేలం డిసెంబర్‌లో జరుగనున్న విషయం తెలిసిందే. ఆ నెల రెండో వారంలో వేలం ప్రక్రియను పూర్తి చేయాలని నిర్వాహకులు భావిస్తున్నారు. అయితే.. ఈసారి వేలం నిర్వహణ ఎక్కడ? అనే విషయంలో మాత్రం ఇప్పటివరకూ స్పష్టత రావడం లేదు. గత రెండు సీజన్ల మాదిరిగానే ఈసారి కూడా విదేశాల్లోనూ జరుగనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. పదిహేడో సీజన్ వేలంను దుబాయ్‌లో, 18వ సీజన్ మెగా వేలాన్ని సౌదీ అరేబియాలోని జెడ్డా నగరంలో జరిపిన విషయం తెలిసిందే. పంతొమ్మిదో సీజన్ వేలం ప్రక్రియను యూఏఈలోని అబుదాబీలో నిర్వహిస్తారని టాక్. ఒకవేళ అక్కడ వద్దనుకుంటే ఒమన్ లేదంటే ఖతార్‌లో వేలం జరిపే అవకాశముంది. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం డిసెంబర్ 15వ తేదీన పంతొమ్మిదో సీజన్ వేలం నిర్వహణకు బీసీసీసీఐ సిద్ధమవుతోంది. ఒకవేళ ఆ రోజు కాకుంటే డిసెంబర్ 13-15 మధ్య కచ్చితంగా ఆక్షన్ ఉంటుందని సమాచారం. అయితే.. వేలం తేదీని ఫ్రాంచైజీలతో మాట్లాడి బీసీసీఐ ఖరారు చేయాల్సి ఉంది.

### పంత్‌కు రికార్డు ధర

ఐపీఎల్ వేలంలో ప్రతిభావంతులపై కోట్లు కురుస్తాయి. మ్యాచ్ విన్నర్లను కొనేందుకు ఫ్రాంచైజీలు సిద్ధమవుతాయి. అందుకే ప్రతిసారి రికార్డు ధర పలికేది ఎవరు? అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. గత సీజన్‌లో రిషభ్ పంత్ రూ.27 కోట్లతో అత్యధిక ధర పలకగా.. శ్రేయాస్ అయ్యర్ రూ.26.75 కోట్లతో రెండో స్థానంలో నిలిచాడు. వెంకటేశ్ అయ్యర్‌ను రూ.23.75 కోట్లకు కోల్‌కతా నైట్ రైడర్స్ అట్టిపెట్టుకుంది.

## టీ20లకు ట్రావిస్ హెడ్ దూరం..



స్వదేశంలో భారత జట్టుతో జరుగుతున్న టీ20 సిరీస్‌లో ముందంజ వేయాలనుకుంటున్న ఆస్ట్రేలియాకు షాక్. ఓపెనర్ ట్రావిస్ హెడ్ చివరి రెండు టీ20లకు దూరం కానున్నాడు. డేంజరస్ బ్యాటర్ అయిన హెడ్ సిరీస్ నుంచి వైదొలగడానికి కారణం ఉంది. త్వరలో సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో యాషెస్ సిరీస్ ఉన్నందున హెడ్‌ను రిలీవ్ చేశారు సెలెక్టర్లు. అతడి స్థానంలో గాయం నుంచి కోలుకున్న బెన్ ద్వారుషిని స్క్వాడ్‌లోకి తీసుకున్నారు. భారత్, ఆసీస్‌ల మధ్య నవంబర్ 6న నాలుగో టీ20 జరుగనుంది. మూడో మ్యాచ్‌లో గెలుపొంది సిరీస్ సమం చేసిన టీమిండియా మరో విజయంతో ముందంజ వేయాలనే పట్టుదలతో ఉంది. ఆస్ట్రేలియా టెస్టు జట్టులో ప్రధాన బ్యాటర్ అయిన ట్రావిస్ హెడ్ యాషెస్ సిరీస్‌లో కీలకం కానున్నాడు. అందుకే.. అతడు టెస్టు క్రికెట్‌కు సన్నద్ధం కావడానికి షీఫెల్డ్ షీల్డ్ ట్రోఫీలో ఆడనున్నాడు. వచ్చేవారం టస్మేనియా జట్టుతో హెడ్ మ్యాచ్ ఆడేందుకు సిద్ధం కానున్నాడు. నవంబర్ 21న తొలి టెస్టుతో యాషెస్ పోరు ప్రారంభం కానుంది. అయితే.. తొలి టెస్టుకు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ దూరం కానున్నందున స్టీవ్ స్మిత్ సారథిగా వ్యవహరించనున్నాడు. కానీ, ఓపెనర్ల కాంబినేషన్ ఇంకా కుదరలేదు. ఉస్మాన్ ఖవాజాతో కలిసి ఇన్నింగ్స్ ఆరంభించేందుకు ఎవరిని పంపాలి? అనే విషయంపై కోచ్ మెక్‌డొనాల్డ్, టీమ్ యాజమాన్యం చర్చలు జరుపుతోంది.

## విజేతలకే కాదు. . సెలెక్టర్లకూ ప్రైజ్‌మనీలో వాటా..!



మహిళల వన్డే వరల్డ్ కప్ విజేతలైన భారత క్రికెటర్లపై కాసుల వర్షం కురుస్తోంది. తొలిసారి ఛాంపియన్‌గా నిలిచినందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి రూ.51 కోట్ల నజరానా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మొత్తాన్ని స్క్వాడ్‌లోని వాళ్లకు త్వరలోనే అందిస్తామని సెక్రటరీ దేవజిత్ సైకియా వెల్లడించాడు. అయితే.. ప్రపంచ కప్ కోసం పటిష్టమైన స్క్వాడ్‌ను ఎంపిక చేసిన సెలెక్టర్లుకు కూడా ప్రైజ్‌మనీలో వాటా ఇవ్వాలనుకుంటోంది బీసీసీఐ. నీతూ డేవిడ్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ సభ్యులను అభినందిస్తూ వారికి కొంత డబ్బు ముట్టజె ఇవ్వాలని బీసీసీఐ భావిస్తోంది. పదమూడో సీజన్ ప్రపంచ కప్ కోసం నీతూ డేవిడ్ సారథ్యంలోని సెలెక్టర్లు ప్రతిభావంతులకే పట్టం కట్టారు. సీనియర్లు, జూనియర్ల మేళవింపుతో స్క్వాడ్‌ను సెప్టెంబర్ 4న ప్రకటించారు. వారు ఎంపిక చేసిన బృందంలోని సభ్యులతోనే హర్మన్‌ప్రీత్ కౌర్ వరల్డ్ కప్‌ను ఒడిసిపట్టింది. దాంతో.. టీమిండియా విజయంలో సెలెక్టర్ల పాత్ర కూడా పరోక్షంగా ఉంది. అందుకే ప్రతిభావంతులను వెలికితీసిన నీతూ డేవిడ్, రేణు మార్గరేట్, హారతి వైద్యా, కల్పన వెంకటాచార్, శ్యామా దే షా ప్యానెల్‌కు రూ.51 కోట్ల ప్రైజ్‌మనీలో వాటా ఇవ్వాలనుకుంటోంది బీసీసీఐ. అయితే.. టీమిండియా ప్లేయర్లకు, సెలెక్షన్ ప్యానెల్ సభ్యులకు ఎంత మొత్తం చెల్లిస్తారు? అనే వివరాలు తెలియాల్సి ఉంది.